నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం | 11 ఫిబ్రవరి 2026 | పేజీలు 8



# బడ్జెట్ సమావేశాల్లో గళం విప్పాలి

- బడ్జెట్ అద్దంలో జిల్లా ముఖచిత్రం కనపడాలి
- ప్రకాశం, బాపట్ల జిల్లా ప్రగతికి ప్రాధాన్యత ఉండాలి
- వెలిగొండ బడ్జెట్‌లో ఆశించిన మేర కేటాయింపులు జరిగేనా?
- ప్రజాప్రతినిధులు గళమెత్తి జిల్లాలకు నిధులు తేవాలి
- బడ్జెట్‌లో జిల్లాకు అధిక నిధుల కేటాయింపులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అమరావతి చేరుకున్న ప్రకాశం, బాపట్ల జిల్లాల ప్రజాప్రతినిధులు
- నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

ఈ రోజు నుంచి రాష్ట్ర వార్షిక బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీ ముస్తాబైంది. ఈ తరుణంలో వెనుకబడిన ప్రకాశం జిల్లా చూపు బడ్జెట్ కేటాయింపులపైనే ఉంది. దశాబ్దాలుగా జిల్లాను పీడిస్తున్న సాగునీటి ఎద్దడి, ఫ్లోరైడ్ రక్కసి కోరల నుంచి ప్రజలను కాపాడే వెలిగొండ ప్రాజెక్టుకు నిధుల వరద పారాల్సిన అవసరం ఉంది. పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలంటే దొనకొండ వంటి ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు కార్యరూపం దాల్చాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు సింహభాగం నిధులు సాధించేలా జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలందరూ ఒకే తాటిపైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ఉంది. ఆదిశగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కీలకంగా స్పందిస్తారని, బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు అధిక నిధులు సాధించేందుకు ఎమ్మెల్యేలు సమిష్టిగా పోరాడుతారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.










# ప్రతి పనిని పారదర్శకంగా చేస్తున్నాం

- రూ.6.50 కోట్లలో పార్కులు అభివృద్ధికి శ్రీకారం
- ప్రతి డివిజన్‌లో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం
- నగరంలో పది బ్యాటరీ సిటీ బస్సులు తిప్పుతాం
- రూ.484 కోట్లతో తాగునీటి పైప్‌లైను పనులు త్వరలోనే ప్రారంభం
- ఆరు నెలల్లో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తాం
- కార్పొరేషన్ కౌన్సిల్‌లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పష్టం



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలో జరిగే ప్రతి అభివృద్ధి పనిని ప్రజలకు వివరిస్తూ, పారదర్శకంగా చేపడుతున్నామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షత కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాలులో జరిగింది. ఈసమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యుని హెూదాలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. 130 అంశాలతో పాటు మరో మూడు అంశాలను టేబుల్ అజెండాగా సమావేశంలో ప్రవేశపెట్టగా పాత కూరగాయల మార్కెట్‌లో పిపిపి పద్ధతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలన్న విషయాన్ని సమావేశంలో ప్రస్తుతానికి వాయిదా వేశారు. మిగిలిన 129 అంశాలతో పాటు ఇతర టేబుల్ అజెండాలోని అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పలు కీలకమైన అంశాలకు సమావేశంలో ఆమోదం లభించింది. అందులో మస్తాన్ దర్గా సెంటర్ నుంచి కొత్తపట్నం జంక్షన్ వరకు ఉన్న కొత్తపట్నం

మిగతా 6లో

## కేంద్ర రైల్వేమంత్రి వైష్ణవ్‌ను కలిసిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ప్రధానంగా నడికుడి టు శ్రీ కాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి దాకా రైల్వే పనులు పూర్తి అయినందున సికింద్రాబాద్- కనిగిరి న్యూ డిఈఎంఈ ట్రైన్‌ను నడపవల్సిందిగా కోరారు. పిడుగురాళ్ల టు రామాయపట్నం పోర్ట్ వయా దర్శి, అద్దంకి, ఒంగోలు నూతన రైల్వే మార్గంను మంజూరు చేయవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అమృత్ భారత్ స్కీం కింద మంజూరు అయిన రైల్వే స్టేషన్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.



8 లో...

## కందుకూరులో ఉత్సాహంగా 2కె రన్

పాకల బీచ్ ఫెస్టివల్‌కు తరలిరావాలి: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దామచర్ల సత్య పిలుపు



8 లో...

## మత్స్యకారుల జీవనోపాధి కోసమే మీనోత్సవం: మంత్రి గొట్టిపాటి




8 లో...

## వచ్చే ఏడాదికి పామూరుకు రైలు తెప్పిస్తా

అక్షర విద్యాసంస్థల 17వ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం



## ముమ్మరంగా వరికోతలు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోతకు వచ్చిన పంటను కోసేందుకు రైతులు బిజీ అయ్యారు. కొన్ని గ్రామాలలో యంత్రాలతో పంట కోత నూర్పిడి చేస్తుండగా, మరికొన్ని గ్రామాలలో కూలీలతో వరి పంట నూర్పిడి చేయిస్తున్నారు. తుఫాను కారణంగా ఈ ఏడాది పంట దిగుబడి గణనీయంగా తగ్గిందని రైతులు వాపోతున్నారు. గత సంవత్సరం సరైన ధరలు లేక ధాన్యమును గోదాములలో నిలువ చేసుకున్నామని ఈ సంవత్సరమైనా ప్రభుత్వం దాన్యంకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నామని అంటున్నారు. తుఫాను కారణంగా పంట దిగుబడి పూర్తిగా తగ్గిందని కనీసం పెట్టిన పెట్టుబడి అయినా వచ్చే పరిస్థితులు లేవని అంటున్నారు. ప్రభుత్వం వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి పూర్తిస్థాయిలో రైతులు వద్ద ఉన్న దాన్యమును కొనుగోలు చేయాలని కోరుతున్నారు.



## మృతదేహంతో 10 కిలోమీటర్లు ప్రయాణం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం మీదే 10 కిలోమీటర్లు మృతదేహంతో ప్రయాణం చేసిన హృదయ విదారకర సంఘటన కర్లపాలెం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. మనం ఎంతో అభివృద్ధి చెందుతున్న అనే దానికంటే కనీసం చనిపోయిన మృతదేహాలను గౌరవంగా ఇంటికి తరలించడానికి కూడా మన దగ్గర మహాప్రస్థానం వాహనాలు లేకపోవడం ఎంతో దురదృష్టకరం. కర్లపాలెం మండలం చింతయపాలెం పంచాయతీ రాళ్లచెరువుకు చెందిన నక్క నాగేశ్వరరావు గుండెనొప్పి వచ్చింది. వెంటనే వారి సోదరులు కుటుంబీకులు ద్విచక్ర వాహనంపై బాపట్ల ఏరియా వైద్యశాలకు తీసుకుని వెళ్లారు. అక్కడికి తీసుకొని వెళ్ళేసరికి నాగేశ్వరరావు మృతి చెందారు. అయితే ఆటోలో మృతదేహాన్ని తరలించడానికి మూడు వేల వరకు అడగటంతో తమ దగ్గర అంత స్తోమత లేదని 10 కిలోమీటర్లు ద్విచక్ర వాహనం మీదే మృతదేహాన్ని వారి గుడిసెలకు తరలించారు. ఇదంతా జరిగింది బాపట్ల జిల్లా కేంద్రానికి సమీపంలో 10 కిలోమీటర్ల దూరంలోనే కావడం గమనార్హం.



## ప్రతి టిడిపి కుటుంబానికి అండగా మంత్రి అనగాని

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతి టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం అని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. సోమవారం గ్రామం లో టిడిపి కార్యకర్త చేనేత కుటుంబానికి చెందిన మండూరి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మట్టి ఖర్చుల నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ వారి సోదరులు అనగాని శివప్రసాద్ లు పదివేల రూపాయల ఆర్థిక సహాయం స్థానిక టిడిపి నాయకులకు పంపగా ఆమె మనవడైన చిరంజీవి కి ఆర్థిక సహాయం అందించి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నాయకులు ఆమె పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దివి శ్రీనివాసరావు, చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు, అందే సాంబశివరావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. అర్హులైన ప్రతి బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మంగళవారం టీడీపీ క్యాంపు కార్యాలయంలో సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 93 మంది లబ్ధిదారులకు రూ.68,94,48 నగదు లబ్ధిదారులకు అందించారు.ఇప్పటివరకు చీరాల నియోజకవర్గంలో 816 మందికి రూ.7.71 కోట్ల మేర సీఎం సహాయ నిధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, చీరాల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు రూ.23 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని,దీనితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రూ.14 కోట్లతో హెల్త్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులు రసీదులతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, టీడీపీ నేత నాసిక వీరభద్రయ్యతో పాటు కూటమి నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ వినోద్‌కుమార్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: విద్యార్థులు పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదు అని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గుళ్ళపల్లి గ్రామం, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల మధ్య కలెక్టర్ కూర్చుని వారి చదువు, సందేహాలు, భయాలు గురించి, ప్రశ్నాపత్రాన్ని ఎలా చదవాలి, సమయాన్ని ఎలా వినియోగించుకోవాలి, తెలిసిన ప్రశ్నలను ముందుగా ఎలా రాయాలి వంటి అంశాలను ప్రత్యక్షంగా ఉదాహరణలతో చెప్పి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు రోజూ కొద్దికొద్దిగా చదవడం వల్లే పెద్ద విజయం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. చివరి నిమిషంలో ఒత్తిడి పెంచుకోకుండా, ముందుగానే పునశ్చరణ చేయాలని, అర్థం కాని విషయాలను దాచుకోకుండా ఉపాధ్యాయులను అడగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ ఆర్.రామలక్ష్మి, డి ఈ ఓ.డి.శ్రీనివాస్,తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, యం పి డి ఓ. మహబూబ్ సుభాని, ఎస్సై అనిల్ కుమార్, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాస్, ఎం ఈ ఓ లాజర్, నవీన్,ఉపాధ్యాయులు, వీఆర్వోలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమానికి 30 వేలు సాయం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణం హరి ప్రసాద్ నగర్ లో ఉన్న శ్రీ కోటయ్య అనాథ వృద్ధ ఆశ్రమానికి అన్నదానం నిమిత్తం కొత్తమాసు సుబ్బయ్య శ్రేష్టి సత్రం తరఫున దేవాదాయశాఖ ఈవో శ్రీనివాసరావు మంగళవారం రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ కమిటీ సభ్యులకు ఈ చెక్కును అందించారు. వృద్ధ శరణాలయానికి సాయం అందించేందుకు ముందుకు వచ్చిన కొత్తమాసు సుబ్బయ్య శ్రేష్టి సత్రానికి,ఈవో శ్రీనివాసరావుకు ఆశ్రమం కమిటీ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సయ్యద్ రహీమ్ మృతి పార్టీకి తీరని లోటు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి నాయకులు సయ్యద్ రహీం మృతి పార్టీకి తీరని లోటని వరి కోటి అశోక బాబు అన్నారు.భట్టిప్రోలు మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నభి తండ్రి స్వర్గీయ సయ్యద్ రహీమ్ సోమవారం రాత్రి స్వర్గస్తులైయారు. విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమ న్వయకర్త వరికూటి అశోక్ బాబు మంగళ వారం వైసీపీ నాయకులతో కలిసి కీర్తిశేషులు సయ్యద్ రహీమ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అశోక్ బాబు తో పాటు భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,మండల పార్టీ కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, ఎంపీ టీసీ కవుతరపు పద్మావతి, కొండటి రమేష్,వేల్పూరి నాగేశ్వరరావు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సయ్యద్ రహీమ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.



## శ్రీ మేధా కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన శ్రీ మేధా కాలేజీ 14వ వార్షికోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యే యువత భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారా యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర అభ్యాసం, లక్ష్య సాధన పట్ల అంకితభావం అవసరమని సూచించారు. కళాశాల విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు పొందిన విశ్వనాథుని రమేష్



నగరం, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకునిగా పని చేస్తున్న విశ్వనాథుని రమేష్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం నుంచి డాక్టరేట్ అవార్డు పొందారు. "ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో కస్టమర్ విధేయత వైపు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈయన పిహెచ్‌డి అవార్డు అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఒంగోలు పీజీ సెంటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. పద్మజ పర్యవేక్షణలో ఈయన పరి శోధన గావించారు. రమేష్ విద్యావృత్తి ప్రస్థానంలో మరింత ఉన్నత శిఖరాల ను చేరుకోవాలంటూ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, సహచర అధ్యాప కులు, అభిమానులు, విద్యార్థులు అభినందించారు.



## పేకాట స్థావరాలపై దాడులు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం డంపింగ్ యార్డ్ పరిధిలో పేకాట స్థావరంపై ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో మెరుపు దాడి చేసారు.పేకాట ఆడుతున్న మొత్తం తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 102150 నగదు, 9 ఫోన్లు, 4 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చింతగుంపల గ్రామానికి చెందిన దేవరపాటి లక్ష్మికి అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ ఓ సిద్వారా 51087 రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది మంగళ వారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరు సాంబ శివరావుకు దేవరపాటి లక్ష్మి తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.



## బైక్‌పై విధులకు వెళ్తుండగా కేబుల్ వైర్ తగిలి హెడ్‌మాస్టర్ దుర్మరణం

చీరాల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలంలో మంగళవారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దేవినూతల సమీపంలో రోడ్డుపై ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుల్ వైర్ హెడ్‌మాస్టర్ ప్రాణాలను తీసింది. బైక్‌పై విధులకు వెళ్తున్న ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి చెందడం స్థానికులను కలచివేసింది. మృతుడిని అంగిరెకుల శ్రీనివాసరావు (56)గా గుర్తించారు. ఆయన చీరాల మండలం గవినివారిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెడ్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామం చెరుకూరు కాగా, ప్రస్తుతం బాపట్లలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. మంగళవారం ఉదయం బాపట్ల నుంచి గవినివారిపాలెంకు విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరిన సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. దేవినూతల సమీపానికి చేరుకున్న సమయంలో రోడ్డుపై కేబుల్ వైర్ క్రిందికి వేలాడుతూ ఉండటంతో అది శ్రీనివాసరావు మెడకు, నోటికి బలంగా తగిలింది. దీంతో ఆయన బైక్‌పై నియంత్రణ కోల్పోయి రోడ్డుపక్కన ఉన్న పొలాల్లోకి దూసుకుపోయారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## లారీ ఢీకొని మహిళ మృతి



కొరిశపాడు మేజర్ న్యూస్: మండలంలోని మేదర మెట్ల వద్ద ఫ్లై ఓవర్ దగ్గర గుంటూరు కర్నూలు జాతీయ రహదారిపై లారీ ఢీకొని మహిళా మృతి చెందినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు. మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన మెడసరి వెంకటేశ్వర్లు తన భార్య మల్లేశ్వరి తో కలిసి తమ్మవరం గ్రామానికి వెళ్లి టీవీఎస్ మోపెడ్ పై కోనంకి వస్తుండగా ఫ్లై ఓవర్ వద్ద జాతీయ రహదారిపై గూడ్స్ లారీ వెనుక నుండి అతివేగంగా వచ్చి టీవీఎస్ మోపెడును ఢీకొనగా ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న మల్లేశ్వరి మీదుగా లారీ వెళ్లి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది భర్త వెంకటేశ్వర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు.

## రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల అప్పికట్ల మధ్య మార్గంలో టీ స్టాల్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని బైక్ మీద ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న పి కోటేశ్వరరావు (33) ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా, మరో బైకు మీద వస్తున్న కాటూరి దివాకర్ (20) ఉప్పరపాలెం కి చెందిన వ్యక్తిగా, మరొక వ్యక్తి ఉప్పాల మణికంఠ (19) కులం హుస్సేన్ తోటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మీరు ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సైనికుల త్యాగాలతో దేశం సురక్షితం

**తీర ప్రాంత పరిరక్షణలో సిఐఎస్‌ఎఫ్ పాత్ర కీలకం**

**సైనికుల సాహస యాత్రను ప్రశంసించిన ఎమ్మెల్యే**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వందేమాతర గీతం150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో దేశ ఐక్యతను చాటుతూ 130 మంది సిఐ ఎస్ఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో చేపట్టిన కోస్టల్ సైక్లోథాన్ మంగళవారం ఉలవపాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపాటు అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సైనికులకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల కోలాటం నడుమ ప్రతి ఒక్కరికి పుష్ప గుచ్ఛాలు అందిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ 6,50 0 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్రకు పూనుకోవడం పెద్ద సాహసమన్నారు. దేశ ఐక్యతను చాటిచెప్పేలా యా త్ర నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు ముంబైలోకి ప్రవేశించి మారణ హోమానికి పాల్పడిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ దేశ భద్రత విషయంలో మోడీ ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలంతా సురక్షితంగా, ప్రశాంతంగా జీవనం గడపటానికి సైనికుల త్యాగాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ ఎఫ్ఎస్ డిఎస్ సిషార్ శ్రీహరికోట సీనియర్ కమాండెంట్ ఎస్. హెచ్ సంజీట్ కుమార్, కందుకూరు డివిజనల్ పోలీస్ అధికారి సి. హెచ్ వి.బి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సునీల్ కుమార్ తహసిల్దార్ టి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అనుమానితుడిని పట్టించిన సీసీ కెమెరా

**గోల్డ్ షాప్ యజమాని కుటుంబాన్ని చంపుతామని బెదిరింపు లేఖ కలకలం**

**పోలీస్ యంత్రాంగం రంగప్రవేశంతో అనుమానుతుడి గుర్తింపు**

**పోలీస్ అదుపులో వీఆర్‌ఏ ఫణి : భయభ్రాంతులకు గురవుతున్న వ్యాపారవర్గాలు, పట్టణ ప్రజలు**

చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలో బంగారు షాప్ యజమాని కుటుంబాన్ని చంపుతామన్న బెదిరింపు లేఖతో పట్టణ వ్యాపారవర్గాలు, పురప్రజలు ఉలిక్కిపడ్డారు. పోలీసులు అనుమానుతుడిగా వీఆర్‌ఏని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా అనుమానుతుడని సీసీ కెమెరా ఫుటేజ్‌ల ద్వారా గుర్తించినట్లు తెలుస్తుంది. చీమకుర్తి ప్రధాన రోడ్డులో గల ప్రముఖ బంగారు వ్యాపారవేత్త అయిన గోల్డ్ సత్యం కుటుంబాన్ని కోటి రూపాయలు ఇవ్వకుంటే కుటుంబాన్ని చంపేస్తామంటూ లేఖ రాయడంతో కుటుంబ సభ్యులు జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో జిల్లా పోలీసు యంత్రాంగం స్థానిక పోలీసుల సిబ్బందితో నివాసం వద్ద పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ల పరిగణలో నిందితుడి ఆనవాళ్లను సేకరించారు. అనుమానుతుడిగా ఉన్న వీఆర్‌ఏ ఫణిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనతో వ్యాపార వర్గాలలోను, పట్టణ ప్రజలలో భయాందోళన నెలకొంది. రాత్రులు పోలీస్ గస్తీని ఎక్కువ సమయాన్ని కేటాయించేలా చేయాలని వ్యాపార వర్గాలు, ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి పనుల్లో రూ.25 లక్షలు దుర్వినియోగం

**ప్రజావేదికలో రికవరీ రాసింది రూ.32 వేలు మాత్రమే: ఎంపిడిఓ**

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో డిఆర్పీ అధికారులు రూపొందించిన నివేధికను నెల్లూరుజిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని విచారించారు. మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం, ఆర్ డబ్లూఎస్, పంచాయతీరాజ్లలో రూ. 9.65 కోట్లతో జరిగిన పనులు గురించి 21-11-25 నుండి 17-01-2026 వరకు గ్రామాల్లో డీఆర్పీలు తనిఖీలు నిర్వహించి కూలీలను విచారించారు. ఈ విచారణ సందర్భంగా ఏపీఓ సమీరాబాషా, డీఆర్పీలు పంచాయతీల వారీగా నివేధికలను చదివి వినిపించారు. అయితే డీఆర్పీలు చూపించిన రికార్డులు, మస్టరు కార్డుల్లో కూలీల వేలిముద్రలు దిద్దుబాటు, కొట్టివేతలు ఉండడం, కూలీల వేలిముద్రలు, సంతకాలు లేకపోయినా డబ్బులు చెల్లించినట్లు గుర్తించారు. అలాగే పలు చోట్ల మొక్కలు లేకపోవడాన్ని కూడా గుర్తించారు. ఫీల్డ్ లో మొక్కలు ఉండాల్సిన దానికంటే చాలా తక్కువ ఉన్నట్లు తనిఖీలు గుర్తించడం జరిగింది. మండలంలో ఉపాధిహామీ పనుల్లో సామాజిక తనిఖీ అధికారులైన డీఆర్పీలు రూ. 25 లక్షలు అవకతవకలు జరిగినట్లు గుర్తించినప్పటికీ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని మాత్రం ఉపాధిహామీ సిబ్బందకి కేవలం రూ. 32,243 మాత్రమే రికవరి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఏపీడీలు శ్రీనివాసులు, బాబూరావు, ఎస్ఆర్పీ రవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు నీటిని నిలిపివేయాలని పంచాయతీకి సిపిఐ అర్జీ

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజలకు రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కొత్తచెరువు నీటిని ముందస్తుగా నిల్వ ఉంచాలని కోరుతూ సిపిఐ నాయకులు మంగళవారం పామూరు పంచాయతీ కార్యాలయంలో అర్జీ అందజేశారు. ఇటీవల కొత్తచెరువు నీళ్లు వృధాగా వదులుతున్నట్లు గమనించిన సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు చరవాణిలో అధికారులను ప్రశ్నించడంతో ఒకసారి నీటిని నిలిపివేసినప్పటికీ మంగళవారం ఉదయం మళ్లీ నీటిని వదిలేశారని సిపిఐ నేతలు తెలిపారు. అర్జీ ఇవ్వడానికి వెళ్లిన సిపిఐ నాయకుల ముందు పంచాయతీ కార్యదర్శి జి. అరవింద రెడ్డి 20 లక్షలు పెట్టి పాట పాడుకున్నది చేపల కోసమే చెరువు నీళ్లు ప్రజల కోసం కాదు అని చెప్పారని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ వచ్చేది ఎండాకాలం బోర్లలో నీటి శాతం తగ్గుతుంది. గతంలో ఇలాగే నీటి శాతం తగ్గితే పంచాయతీ వారే ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీళు అందించారు. ఇప్పుడు కొత్తచెరువు నీటిని వృధాగా వదిలేస్తే రేపు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు వజ్రాల సుబ్బారావు, ఆకుల మోహన్‌రావు, రాగిపాటి సూరిబాబు, పాలపర్తి మస్తాన్‌రావు, కిసం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు మీద నుంచి పడి చికిత్స పొందుతూ మృతి



టంగుటూరు, మేజర్ న్యూస్: ప్రమాదశాత్తు చింత చెట్టు మీద నుండి పడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం మల్లవరపాడు గ్రామానికి చెందిన చౌటూరి చిరంజీవి తన తండ్రితో కలిసి మల్లవరప్పాడు తూర్పు నాయుడుపాలెం గ్రామాల మధ్య ఉన్న చింత చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా ప్రమాదశాత్తు చెట్టు మీద నుండి జారిపడి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. గాయాలైన చిరంజీవిని వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలులోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించగా సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చిరంజీవి తండ్రి సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉరేసుకొని వివాహిత మృతి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కొత్త పాలెం పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌కు చెందిన కర్రి ఉమా (33) మృతి చెందింది. కుటుంబ సమస్యల కారణంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఈ ఘనట జరినట్లు తెలుస్తుంది. రేకుల ఇంటిలో ఇనుప పైపుకు చున్నీతో ఉరి వేసుకుందని పోలీసులు వివరించారు. ఈ ఘటనపై చిన్నగంజాం ఎస్సై ఎస్. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొర్రపోలు సమీపంలో కారు బైక్ ఢీ

**ఇద్దరు శివస్వాములకు త్రీవ గాయాలు**



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఆత్మకూర్, కర్నూలు జాతీయ రహదారిలో కారు, బైక్ ఢీ కొన్న సంఘటనలో మంగళవారం జరిగింది. రాయచూరు జిల్లా చెందిన శివ స్వాములు 22 మంది ఒకే బృందంగా శ్రీశైలం బయలుదేరారు. కొర్రపోలు సమీపంలో కారు ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్నఇద్దరు శివ స్వాములకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే108 అంబులెన్స్ వాహనంలో దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దోర్నాల ఎస్సై వెంకటరమణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో శివస్వామి మృతి




పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్‌లో చిన్నారుట్ల వద్ద మంగళవారం తుఫాన్ వాహనాన్ని బైక్‌పై వెళుతున్న భక్తుడు ఢీకొనడం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వివరాలను పోలీసులు వెల్లడించాడు. తెనాలికి చెందిన విష్ణు మొలకల బ్రహ్మేశ్వరరావు 50 సంవత్సరాలు ద్విచక్ర వాహనంపై శ్రీశైలం మల్లికార్జున దర్శనంచేసుకొని శివమాల విరమణ చేసి తిరుగు ప్రయాణంలో చిన్నారుట్ల సమీపంలో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటరమణయ్య హటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని మార్కాపురం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహ ఏర్పాటు: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ఏఎంసీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ పునరుద్ధరణ, నూతన విగ్రహ ఏర్పాటు అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పునరుద్ధరించి,10 అడుగుల కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పార్టీలకు అతీతంగా కమిటీ సమావేశంలో తీర్మానించారు. విగ్రహ స్థాపనతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి పనులను సమగ్రంగా చేపట్టేందుకు అంబేద్కర్ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక సమానత్వం, న్యాయం, సమగ్ర అభివృద్ధి దిశగా సమాజం ముందుకు సాగాలని అన్నారు. విగ్రహ స్థాపనతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి పనులు ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. రాబోయే అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, సంఘాలు, నాయకులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పందిటి మోహన్ కోటపాటి శేషయ్య, చీకటి వెంకట సుబ్బయ్య, గోనా ప్రతాప్ కుమార్, శెట్టి రామచంద్రయ్య, మురహరి నరసయ్య, బాల బాదుల్లా, జక్రయ్య, అంబేద్కర్ అభిమానులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రికి రైల్వే విన్నపం

అద్దంకి, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల నుండి ఒంగోలు వయా అద్దంకి మద్దిపాడు మీదగా నూతన రైల్వే లైన్ కావాలని ఓం ఎపి రైల్వే లైన్ సాధన సమితి చేస్తున్న కృషికి చక్కని ఫలితం దక్కిందని రైల్వే లైన్ సాధన సమితి కోర్ కమిటీ సభ్యులు బచ్చల వాసు పేర్కొన్నారు. మంగళవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణమును ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి మరియు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా కలసి పిడుగురాళ్ల నుండి రామాయపట్నం పోర్ట్ వరకు అద్దంకి ఒంగోలు మీదుగా నూతన రైల్వే లైను కావాలని అడగడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నూతన రైల్వే లైన్ గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో చర్చించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే గతంలో ఓం ఏపీ రైల్వే లైన్ సాధన సమితి సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఈ నూతన రైల్వే లైన్ విషయాన్ని తీసుకువెళ్లినందుకు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు టీం ఓం ఏపీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బచ్చల వాసు అన్నారు.



## హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే సార్ మా హాస్టల్లో భోజనం సరిగా పెట్టడం లేదు. చాలీచాలకుండా పెడుతున్నారు. మా వార్డెన్,మెనూ పట్టించుకోవడం లేదు. ఒకసారి మాట్లాడండి సార్ అంటూ ఉలవపాడు లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి మంగళవారం ఫిర్యాదు చేశారు. హైస్కూల్లో సభ అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి కంప్లైంట్ చేశా రు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పక్కనే ఉన్న హాస్టల్‌కు వెళ్లారు.మెనూ సరిగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయని, అయినప్పటికీ మార్పు రాలేదని సీరియస్ అయ్యారు. మరోసారి ఇలాంటి ఫిర్యాదు వస్తే ఊరుకునేది లేదని, చర్యలు కఠినంగా ఉంటాయి అంటూ హాస్టల్ సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చారు.పిల్లలు ఎమ్మెల్యే స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## నిధులు మంజూరు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే విన్నపం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు.రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే, ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మండల ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రారంభించిన తహశీల్దార్ కార్యాలయ నూతన భవన పనులు నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయని ప్రస్తుతం పాత భవనంలో కార్యకలాపాలు సాగించడం వల్ల సిబ్బందికి, పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి, నిధుల విడుదలకు సంబంధించి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలించిన జెసి



కొండేపి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మంజూరు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రమైన కొండపిలోని, కెజి కండ్రిక లోసర్వే నంబర్ 60లో 7 ఎకరాల భూమిని పరిశీలించారు జాయింట్ కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్ డిఈ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా ఇన్స్పెక్షన్ చేశారు. తదుపరి ముప్పవరం గ్రామ పంచాయతీ కార్యాలయం ను సందర్శించి గ్రామ విఆర్ఓలతో, మండల సర్వేయర్ల తో సమావేశమై పట్టాదారు పాసు ఈ కెవైసి, కరెక్షన్ గురించి సమీక్షించారు. పట్టాదారు పాసు పుస్తకాల జారీలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఫేర్వెల్ అంటే వీడ్కోలు కాదు భవిష్యత్‌కు ఆశీర్వాదం'



పామూరు, మేజర్‌న్యూస్: నేడు శ్రీ ఆదిత్య, రత్నం విద్యాసంస్థల ఫేర్వెల్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలను విద్యార్థుల జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకంగా నిలిచేలా ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ ఆదిత్య, రత్నం విద్యాసంస్థల అధినేత, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తెలిపారు.విద్యార్థులు నేటి నుంచి మరో దశలోకి అడుగుపెడుతున్నారని వారి భవిష్యత్ పయనానికి క్రమశిక్షణ, లక్ష్యసాధన, ఆత్మవిశ్వాసం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఫేర్వెల్ అంటే వీడ్కోలు కాదు కొత్త జీవన ప్రయాణానికి ఇచ్చే ఆశీర్వాదం అని ఆయన అన్నారు.ఈ ఫేర్వెల్ డే వేడుకలను నేడు ఉదయం 10 గంటలకు పట్టణం లోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఐ మాకినేని శ్రీనివాసరావు, ఎంఈఓ గరికపాటి కరుణకుమారి హాజరుకానున్నారు. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా అతిథులు మార్గదర్శక సందేశాలు అందించనున్నారని తెలిపారు. ఫేర్వెల్ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన, ఉత్తమ ప్రతిభావంతులకు ప్రత్యేక అభినందనలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని మద్దుల శ్రీనివాసులు తెలిపారు.



## అరవపల్లి తిరునాళ్ల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అనగానని

రేపల్లె, మేజర్‌న్యూస్: మహా శివరాత్రి సందర్భంగా అరవపల్లి శ్రీ బాలకోటేశ్వర స్వామి తిరునాళ్ల ఆహ్వాన పత్రికను అమరావతి సచివాలయం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు అందచేసిన బాల



కోటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమ్మూరి సత్య నా ఓరాయణ శాస్త్రి, కార్యనిర్వహణ అధికారి దివి వెంకట అప్పల చార్యులు, ధర్మకర్త బొందలపాటి మల్లిఖార్జున రావు, ఆహ్వాన పత్రికను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కు తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు లకు అందచేశారు.

## మంత్రి గొట్టిపాటికి వినతిపత్రం అందించిన యుటిఎఫ్ సభ్యులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారం నిమిత్తం ఫిబ్రవరి లో జరుగనున్న బడ్జెట్ సమావేశాలలో తగిన నిధులు కేటాయించి ఉద్యోగులకు న్యాయం చేయాలనీ కోరుతూ అద్దంకి మండల యుటిఎఫ్ డివిజన్ బాద్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. మణకేశ్వరం గ్రామ పర్యటనలో ఉన్న మంత్రిని కలిసి తమ సమస్యలు వివరించారు. అనంతరం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రభుత్వ బడులలో పిల్లల్ని చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ యూటీఎఫ్ నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపెయిన్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రా వు, జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబురావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బి.వి రత్నం, పూర్ణచంద్ర రావు, రవిచంద్ర, రామాంజనేయులు, అజయ్, రాజశేఖర్, ఆదినారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భైరవకోనలో ఏర్పాట్లపై సమీక్షించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 15వతేది ఆదివారం మహాశివరాత్రి సంధర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఏర్పాట్లపై కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగళవారం అన్నిశాఖలకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే ఉగ్ర, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు, అధికారులతో కలిసి మహాశివరాత్రి సందర్భంగా జల పాతం వద్ద అదేవిధంగా దేవస్థానం పరిసరాల్లో జరుగు తున్న అభివృద్ధి పనులు పరిశీలించి వాహన పార్కింగ్, రవాణా, తాగునీటి సౌకర్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు భైరవకోనకు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా అన్నిశాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలని ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, రవాణా, వాహన పార్కింగ్, భద్రత, దర్శనం క్యూలై న్లు ఏర్పాట్లపై ప్రత్యేకదృష్టి పెట్టాలని మహాశివరాత్రిని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, అన్నిశాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి





### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో రూ.30లక్షల సి ఎస్‌ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను, 2.30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోకుల షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ, కొండ మంజులూరు- కల్లం వారి పాలెం గ్రామాల మధ్య 4.1 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణం, కొండ మంజులూరు కొండమీదకు కోటి రూపాయల నిధులతో రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక టిడిపి నాయకులు చింతల సహదేవుడు కోరగా మంత్రి స్పందిస్తూ, డ్రైనేజీ నిర్మాణానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 7వేల సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సిఎస్‌ఆర్ నిధులతో పాఠశాలల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి రవికుమార్ తెలిపారు. మండల తెలుగుదేశంపార్టీ అధ్య క్షులు రావూరి రమేష్ బాబు, మండల నాయకులు చింతల సహదేవుడు, కుక్కపల్లి ఏడుకొండలు, కొండమంజులూరు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకటరావు, కొండ మంజులూరు మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గుంటుపల్లి రాధా రాణి, గరిమిడి జగన్మోహన్రావు, గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి, రావుల సింగరకొండ, మండల తాసిల్దార్ సింగారావు, ఎంపీడీవో పలుశాఖల అధికా రులు, మండలంలోని టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తల్లికి వందనం అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు సైకిళ్లు,పుస్తకాలు,బ్యాగులు పంపిణీ జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు, సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'రీ సర్వే' పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్ఏ జయలక్ష్మీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని సి.సి.ఎల్.ఏ జయలక్ష్మి తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పురోగతిపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని, నాణ్యత ప్రమాణాలతో ప్రక్రియ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు ఇందులో పాల్గొన్నారు. జిల్లాలో సాధించిన పురోగతిని, లక్ష్యానికి చేరుకునేలా చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. మున్సిపల్ కమిషనర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందతున్న సేవలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర కార్యక్రమం, పారిశుద్ధ్యము, హౌసింగ్, తాగునీటి సరఫరా, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ చట్టం కింద చేపట్టిన పనుల పురోగతి, పీ - 4 బంగారు కుటుంబాలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. సేవలలో నిర్లక్ష్యం ఉండకూడదని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలలో జిల్లా ప్రగతి మెరుగ్గా ఉండాలని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను కలిసిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను తెలుగుదేశం పార్టీ పామూరు మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో అక్షర విద్యా సంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు నిర్వహించిన అక్షర విద్యాసంస్థల 17వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ పామూరు వచ్చిన శుభ సమయంలోనే భేటీ జరిగింది. కార్యక్రమం ముగిసిన అనంతరం ఫంక్షన్ హాల్‌లోనే ఏర్పాటు చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయంలో కంచర్ల శ్రీకాంత్‌ను కలిశారు.

# జగన్ ఇకనైనా తీరు మార్చుకోవాలి

### 2029 ఎన్నికల్లో మళ్లీ దారుణ ఓటమి తప్పదు
### వైసీపీ నేతల తీరుపై ఎమ్మెల్యే ఇంటూరి ధ్వజం



కందుకూరు, మేజర్ న్యూస్: 2024 ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతల పద్ధతి మారలేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. రాబోయే 2029 ఎన్నికల్లో, ఇంతకంటే దారుణ ఫలితాలు చూడక తప్పదని అన్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి దారుణాలు చూడలేక కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి కూడా ప్రజలు ఇష్టపడలేదని అన్నారు. అయినప్పటికీ వైసీపీ నేతల్లో కొంచెం కూడా మార్పు రాలేదని, అధికార పక్షంపై బురదజల్లేలా ప్రతిరోజూ ఏదో ఒక కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధితోపాటు ప్రజాసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1089 మందికి సుమారు రూ.9కోట్ల చెక్కులు అందించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలు గుతున్నారని తెలిపారు. మొత్తం 55మంది లబ్ధి దారులకు రూ.53.58లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పార్టీ నాయకులు షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, షేక్ సలాం పాల్గొన్నారు..

# మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

### ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు ఉండాలి
### దైవ దర్శనాకి వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలి
### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలలో మహా శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ఎటువంటి అసౌకర్యం లేకుండా చక్కని దైవ దర్శనం కలిగేలా మహా శివారాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఒంగోలు కలెక్టరేట్లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజబాబు, రెవెన్యూ, పోలీసు, దేవాదాయ శాఖ అధికారులతో వర్చువల్‌గా సమావేశమై ఈనెల 15న మహా శివారాత్రి సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలలో చేపట్టవలసిన మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పి కార్యాలయం నుండి జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో మహా శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, దేవాదాయ సహాయ కమీషనర్ పానకాలరావు, డిపిఒ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ, పోలీసు, దేవాదాయ శాఖలకు చెందిన డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

## 16న రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కోవిలంపాడు గ్రామం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం సమీపంలో దేవస్థానం వారి అధ్వర్యంలో ఈనెల 16వతేది సోమవారం ఉదయం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీల్లో మొదటి స్థానం సాధించిన ఎద్దులజతకు ప్రథమ బహుమతి దాతలు కోవిలంపాడు వాస్తవ్యులు బోయళ్ల తిరుపతి రెడ్డి, బోయళ్ల శ్రీనివాసులురెడ్డి, బోయళ్ల భాస్కరరెడ్డి సహకారంతో రూ.1,00,116లు, రెండవ స్థానం సాధించిన ఎద్దులజతకు ద్వితీయ బహుమతి దాత కోవిలంపాడు వాస్తవ్యులు షేక్ నాయబ్ రసూల్(బడే) చంద్రపూర్, మహారాష్ట్ర రూ.75,000లు, మూడవ స్థానం సాధించిన ఎద్దులజతకు తృతీయ బహుమతి దాతలు అమడసాని బ్రదర్స్ 50,000 రూపాయలు, నాలుగవ స్థానం సాధించిన ఎద్దులజతకు కోవిలంపాడుకు దుగ్గిరెడ్డి వెంకటాద్రిరెడ్డిడసన్స్ 30,000 రూపాయలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు దొనపాటి మోహనరెడ్డి 9035616583, అమడసాని బాలకేశవరెడ్డి 99891 00245, చోడా ఆదినారాయణరెడ్డి 9849089371 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని నిర్వాహకులు తెలిపారు.

## మహాశివరాత్రికి ఏర్పాట్లు

పొన్నలూరు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని చెన్నూపాడు గ్రామంలోని సంగమేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీఆర్వో వీఆర్ఏ లను నియమిస్తున్నట్లు తాహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# బడ్జెట్ సమావేశాల్లో గళం విప్పాలి



## పాకల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

### మారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య

పొదిలి, మేజర్‌న్యూస్: ఈనెల 14,15 తేదీలలో జరిగే పాకల బీచ్ ఉత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య కోరారు. పొదిలి జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన పాకల బీచ్ ఫెస్టివల్ టూ కే రన్ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం లో నిర్వహిస్తున్న పాకల బీచ్ ఉత్సవాలకు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా వివిధ కళానృత్యాలతో పాటు, ఉత్సాహ పరిచే ఈవెంట్స్ జరుగుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి అధిక నిధులు వెచ్చిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పాకల బీచ్ ప్రాధాన్యత గురించి విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అక్కడ జరిగే ఉత్సవాలను వీక్షించేందుకు ఈ ప్రాంతం నుంచి ఈ ప్రాంతం నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ టూకే రన్ లక్ష్యం ఉత్సవాల పై అవగాహన తెలిపేందుకు అన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఇలాంటి ఉత్సవాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి విధులు సమకూర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, దర్శి, ఎర్రగొండపాలెం ఇన్చార్జిలు గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్, గూడూరి ఎలక్షన్ బాబు మాట్లాడారు. తహశీల్దార్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, ముల్లా కుద్దోస్, టిఎన్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరి కుంట్ల అనిల్, రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, వ్యవసాయ ఏఎంసి చైర్మన్ సయ్యద్ ఇమాంసా, శివాలయ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, నాయకులు అవులూరి ఎలమంద, కాటూరి నారాయణ ప్రతాప్, మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, మాజీ శివాలయం చైర్మన్ శామంతపూడి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ షేక్ ఇమామ్ సాహెబ్ షేక్ రసూల్,షేక్ యాసిన్, షేక్ షహనాభి, మీగడ ఓబుల్ రెడ్డి, మరిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర తానికొండ వెంకట్రావు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రోల శీను జూనియర్ కళాశాల నుండి ప్రధాన రహదారి నుండి పెద్ద బస్టాండ్ చిన్న బస్టాండ్ వరకు టూకే రన్ ర్యాలీని నిర్వహించారు.

సూర్యప్రతినిధి, ఒంగోలు


ఈ రోజు నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రకాశం జిల్లా అభివృద్ధికి అత్యంత కీలకంగా మారాయి. జిల్లాలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ బడ్జెట్ వేదిక కావాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో జిల్లా సమస్యలను సమగ్రంగా ప్రస్తావించి, బడ్జెట్‌లో తగిన నిధుల కేటాయింపులు సాధించేందుకు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రకాశం జిల్లా వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సమస్యలు, రహదారులు, విద్య,వైద్య మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి వంటి అనేక కీలక అంశాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ముఖ్యం గా వర్షాభావ పరిస్థితులు, రైతుల సమస్యలు, ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలపై బడ్జెట్‌లో స్పష్టమైన పరిష్కారాలు ఉండాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు జిల్లా ప్రయోజనాల కోసం ఒక్కటై, అసెంబ్లీలో బలమైన గళం వినిపించాలన్న డిమాండ్ పెరుగుతోంది. జిల్లాకు అధిక నిధులు తెచ్చే విధంగా సమిష్టి వ్యూహంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రైతు సంక్షేమ పథకాలకు నిధుల పెంపు, పారిశ్రామిక క్లస్టర్లు, యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు, జిల్లాలోని రహదారుల అభివృద్ధి వంటి అంశాలు బడ్జెట్‌లో ప్రాధాన్యత పొందాలని జిల్లా వర్గాలు కోరుతున్నాయి. ముఖ్యంగా ప్రకాశం జిల్లాకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్నదే ప్రధాన ఆశయంగా మారింది.

**వెలిగొండకు నిధుల భరోసా దక్కేనా?**

జిల్లా జీవనాడి వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కావడానికి సుమారు రూ. 2,000 కోట్ల నిధులు అవసరమని అంచనా. ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ నిధులు కేటాయిస్తేనే ఈ ఏడాది నీరు విడుదల చేసే అవకాశం ఉంటుంది. ఇది మాత్రమే కాకుండా, పశ్చిమ ప్రకాశంలోని 578 గ్రామాలకు తాగునీరు అందించే భారీ జలజీవన్ మిషన్ ప్రాజెక్టులకు నిరంతర నిధుల మద్దతు అవసరం.

**అమృత్ 2.0 కింద మున్సిపాలిటీల అభివృద్ధి**

జిల్లాలోని మున్సిపాలిటీలు, ముఖ్యంగా ఒంగోలు, దర్శి, పొదిలి, మార్కాపురం ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు అమృత్ 2.0 పథకం కింద కేటాయించిన రూ. 744 కోట్ల నిధులను సకాలంలో విడుదల చేయించుకోవడంలో ఎమ్మెల్యేలు చొరవ చూపాలి. దొనకొండ పారిశ్రా మిక




పార్కు, పామూరులో ఐఐఐటీ స్థాపన వంటి హామీలు బడ్జెట్ మద్దతుతోనే సాధ్యమవుతాయి. వీటితో పాటు కొత్తగా ప్రతిపాదించిన రహదారి కనెక్టివిటీ ప్రాజెక్టులకు నిధుల సాధనలో ఎమ్మెల్యేలు సమష్టిగా పోరాడాలి. రామాయపట్నం పోర్టు, అనుబంధ పరిశ్రమలు.. పోర్టు పనులు వేగవంతం కావడానికి, దాని చుట్టూ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కోరాలి. దీనివల్ల జిల్లా యువతకు వేల సంఖ్యలో ఉపాధి లభిస్తుంది.

**గుండ్లకమ్మ ప్రాజెక్టు**

గేట్లు కొట్టుకుపోయిన ఘటనల నేపథ్యంలో, ప్రాజెక్టు శాశ్వత మరమ్మతులకు మరియు ఆధునీకరణకు బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు సాధించాలి. గ్రానైట్ పరిశ్రమ రాయల్టీలు, కరెంటు ఛార్జీల పెంపుతో కుదేలైన చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమను ఆదుకునేలా రాయితీలు ప్రకటించాలని డిమాండ్ చేయాలి. మార్కాపురంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయడం, ఒంగోలు రిమ్స్ లో అత్యాధునిక సౌకర్యాల కల్పనకు నిధులు రాబట్టాలి. జిల్లాలో ప్రధాన పంటలైన మిర్చి, పొగాకు రైతులకు మద్దతు ధర, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు కోసం వ్యవసాయ బడ్జెట్‌లో ప్రాధాన్యత కోరాలి. పశ్చిమ ప్రకాశంలోని కరువు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించాలి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో జిల్లా గొంతుక కావాలి. ప్రతి నియోజక వర్గ సమస్యను బడ్జెట్ చర్చల్లో ప్రస్తావించి, జిల్లాకు గతంలో కంటే ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. సభలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, 'ప్రకాశం' జిల్లాను ప్రగతిపథంలో నడిపించేలా బడ్జెట్ కేటాయి ంపులు సాధించడమే ప్రస్తుత తక్షణ కర్తవ్యం. మొత్తంగా, ఈ బడ్జెట్ సమావేశాలు ప్రకాశం జిల్లా భవిష్యత్తును నిర్ణయించే కీలక వేదికగా మారనున్న నేపథ్యంలో, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎంతవరకు సమిష్టిగా పోరాడతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ప్రతి పనిని పారదర్శకంగా చేస్తున్నాం





**మొదటి పేజీ తరువాయి** రోడ్డును 60 అడుగులకు విస్తరించాలనే అంశాన్ని ఆమోదించారు. ఈరోడ్డును 80 అడుగులకు విస్తరించాలని అజెండాలో ప్రతిపాదించగా టిడిపి సీనియర్ కార్పొరేటర్ దాచర్ల రమణయ్య ఆరోడ్డును 60 అడుగులుగా విస్తరించాలని సూచించడంతో సమావేశం అందుకు ఆమోదం తెలిపింది. పలువురు కార్పొరేటర్లు పలు విషయాలను సమావేశంలో ప్రస్తావనకు తీసుకు వచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణానికి అనుమతులు కేటాయించే విషయం కూడా సమావేశంలో ఆమోదించారు. ఇక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ నగరంలో జరిగే ప్రతి పనిని పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీ తనంగా చేపడుతున్నామని చెప్పారు. ట్రంకు రోడ్డు విస్తరణ విషయంలో ఎంతో పారదర్శకంగా ముందుకు వెలుతున్నామని, మభ్యపెట్టే మాటలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు. ఇంకా నగరానికి సంబంధించి పలు కీలకమైన విషయాలను ఎమ్మెల్యే వెల్లడించారు.

**బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జనార్ధన్ కోరారు. ఈ స్కీంను సమర్ధవంతంగా అమలుచేసి బిపిఎస్‌లో అమలులో ఒంగోలు కార్పొరేషన్‌ను ప్రథమస్థానంలో నిలిపిన కార్పొరేషన్ అధికారులను ఎమ్మెల్యే అభినంధించారు. బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రూ.6.50 కోట్లతో పార్కుల్లో మౌలిక వసతుల కల్పన నగరంలో 21 పార్కులు ప్రస్తుతం ఉన్నాయని, కొత్తగా మరో రెండు పార్కులు ప్రతిపాదనలో ఉన్నాయని,ఈ పార్కులలో మౌలిక వసతుల కల్పన కోసం డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గ్రాంటు రూ.6.50 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



**ప్రతి డివిజన్‌లో కమ్యూనిటీ హాలు ఏర్పాటు**

ప్రజలు వారి ప్రాంతంలో జరిగే చిన్న చిన్న ఫంక్షన్‌లు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా నగరంలోని 50 డివిజన్‌లలో కమ్యూనిటి హాల్స్ కట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కమ్యూనిటి హాల్‌లో 150 నుంచి 200 మంది కూర్చునే విధంగా డిజైన్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రతి డివిజన్‌లో రూ.20లక్షలు ఖర్చుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడాదిలోపు ఈపనులు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**నగరంలో 10 సిటీ బస్సులు తిప్పుతాం**

నగరంలో బ్యాటరీ విధానంలో పనిచేసే 10 సిటీ బస్సులు త్వరలోనే తిప్పనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈమేరకు ఆశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. నగరం నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వల్ల నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ బస్టాండ్‌ను ఊరికి అవతలకు తరలించాలనే ప్రతిపాదన ఉందన్నారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ స్థలం, ఐటిఐ కాళాశాల స్థల ప్రాంగణాలకు ఆర్టీసి బస్టాండ్ ను మార్చాలని అన్వేషిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

**ఆరు నెలల్లో టిడ్కో ఇల్లు ఇస్తాం**

టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మరో ఆరు నెలల్లో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో డబ్బులు చెల్లించి, వాపస్ తీసుకోని వారందరికి ఇల్లు అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**రూ.484 కోట్లతో అమృత్ 2.0 పనులు ప్రారంభిస్తాం**

నగరంలో రూ.484కోట్లతో అమృత్ 2.0పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 18నెలల్లో నగరమంతా కొత్త పైపులైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, కొన్ని చోట్ల ఫిల్టర్ బెడ్‌లు కడతారని చెప్పారు. కనీసం రెండేళ్లలోపు ఈపనులన్నీ పూర్తి చేసి నగర వాసులకు రోజు తాగునీరు సరఫరా చేయాలనేది తమ ఆలోచన అని చెప్పారు. నగర వాసులకు అవసరమైన తాగునీటినిగుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి తీసుకునేందుకు గతంలో పైపులైన్‌లు వేశామని, తాగునీటికి ఎలాంటి కొరత లేదని ఎమ్మెల్యే చెప్పారు.

**పలు సమస్యలను ప్రస్తావించిన కార్పొరేటర్లు**

కౌన్సిల్ సమావేశంలో పలు ప్రజా సమస్యలను కార్పొరేటర్లు ప్రస్తావించారు. మంగమ్మ కళాశాల వద్ద ఒక పెట్రోల్ బంకు యజమాని 90 అడుగులు వాగును ఆక్రమించి పెట్రోల్ బంకు కట్టారని దీనిమీద చర్యలుతీసుకోవాలని జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ కోరారు. సెంట్రల్ డివైడర్లలో ప్లెక్సీలు కట్టడం వల్ల విద్యుత్ షార్ట్‌సర్యూట్ ప్రమాదాలుజరిగే అవకాశం ఉందని, అలా జరగకుండా చర్యలుతీసుకోవాలని ఆయన కోరారు. నగర సుందరీకరణ పనుల్లో భాగంగా పలు చోట్ల వేస్తున్న పెయింట్ పనుల్లో నాణ్యత పాటించడం లేదని, దీని మీద అధికారులు పర్యవేక్షణ చేయాలని వైసిపి కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్ కోరారు. ట్రంకురోడ్డు అనేది మాస్టర్ ప్లాన్‌లో 100 అడుగులు ఉందని, దాన్ని 80 అడుగులు చేయాలని కౌన్సిల్ తీర్మానం తీసుకొని ముందుకు వెలుతున్నారని, అయితే 80అడుగులుగా ట్రంకురోడ్డును విస్తరించే అంశం ప్రభుత్వం అనుమతితో మాస్టర్‌ప్లాన్‌ను సవరించి నిర్ణయం తీసుకోవాలని డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు కోరారు.

మాస్టర్‌ప్లాన్ రోడ్డును పెంచేందుకు ప్రభుత్వం అనుమతి కావాలి కానీ, తగ్గించేందుకు అవసరం లేదని టిపిఎస్ రసూల్ సమావేశంలో చెప్పారు. ట్రంకు రోడ్డు విస్తరణ విషయంలో వ్యాపారుల అందరి ఆమోదం మేరకు ముందుకు వెలుతున్నామని, ఈవిషయంమీద తప్పుడు ప్రచారం చేయవద్దని డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి విజ్ఞప్తి చేశారు. రాంనగర్ గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు కార్పొరేటర్ చింతపల్లి గోపి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ చిన్నారి పలు విషయాలను సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఒంగోలు ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించే విషయంలో కోరిన ఎన్.ఓ.సికి సమావేశంలో ఆమోదం లభించింది.

**ఎమ్మెల్యేకు ఘన సన్మానం**

నగరంలో పలు కీలకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో ఒంగోలును ప్రథమ స్థానంలో నిలిపినందుకు గాను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఘనంగా సన్మానించారు.


# పేకాట శిబిరాలపై ప్రత్యేక నిఘా: ఎస్పీ ఉమామహేశ్వర్



సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలో నేరాలను, చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. నేరాలను మరింత సమర్థవంతంగా కట్టడి చేయాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ భరోసా ఇచ్చారు. బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక డంపింగ్ యార్డ్ పరిసరాలలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని మంగళవారం 112 నెంబర్‌కు సమాచారం అందించారు. ఆ సమాచారం ఆధారంగా కర్లపాలెం ఎస్.ఐ ఎస్.రవీంద్ర తక్షణమే స్పందించి వారి సిబ్బందితో కలిసి వెళ్ళి పేకాట శిబిరంపై మెరుపు దాడి చేశారన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి జూదానికి ఉపయోగిస్తున్న రూ.1,02,150/- నగదును సీజ్ చేయడంతో పాటు 9 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పేకాట, కోడిపందాలు ఇతర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వేగవంతంగా స్పందించి పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న కర్లపాలెం ఎస్.ఐ, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు అద్దంకిలో సత్యసాయి అఖండ జ్యోతి దర్శనం



అద్దంకి, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్యమైన అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో భక్తులందరికీ శ్రీ సత్య సాయి అఖండ జ్యోతి దర్శనం కల్పించడం జరుగుతుందని, దానిలో భాగంగా అద్దంకి పట్టణంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ సత్యసాయి అఖండ జ్యోతి దివ్య దర్శనము పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి పుట్టపర్తి సత్యసాయి బాబా మందిరం వరకు నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ చిన్న శ్రీహరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పుట్టపర్తి సాయిబాబా సమితి సభ్యులు మరియు అద్దంకి పట్టణంలోని భక్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.



## మంత్రి గొట్టిపాటి పిలుపునకు స్పందన

- 8 పాఠశాలలకు మినరల్ వాటర్ ప్లాంట్లు
- రూ. 12 లక్షల చెక్కు అందజేసిన భగీరథ కెమికల్స్

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు మేరకు భగీరథ కెమికల్స్ సంస్థ విరాళం ప్రకటించింది. నియోజకవర్గంలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ. 12 లక్షల చెక్కును కంపెనీ ప్రతినిధులు లింగమనేని వెంకట రామయ్య, సిహెచ్ శ్రీనివాసరావు మంగళవారం మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో విద్యా రంగానికి సహకరించిన సంస్థను అభినందించారు. ఇప్పటికే అద్దంకి నియోజకవర్గంలో దాదాపు 7వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసిన మంత్రి, ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



మార్టూరు, మేజర్‌న్యూస్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా కె.వై.సి మరియు సురక్షితమైన బ్యాంకింగ్ వైపు మొదటి అడుగు అనే నినాదం తో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వి.ఎస్.ఆర్ అండ్ వి.ఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు కె.వై.సి మరియు సి.కె.వై.సి సురక్షితమైన బ్యాంకింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కె.వై.సి పై అవగా హన కలిగి ఉండాలని, ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతుండటంతో వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ అంకమ్మ చౌదరి, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ జెర్సీల అందజేత

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జెర్సీలు (టీ-షర్ట్స్) అందించినదోర్నాల మండల విద్యాశాఖ అధికారులైన బి.మస్తాన్ నాయక్, కొండలరావు దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్లుగా పనిచేస్తున్న పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్‌కి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 100 జెర్సీలను విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా పాఠశాల తరపున స్వీకరించడం జరిగింది. ఈ జెర్సీలు విద్యార్థులకు క్రీడా కార్యక్రమాల్లో ఉపయోగపడేలా అందించబడినవి. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం, విద్యార్థుల్లో శారీరక దృఢత్వం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచింది. పాఠశాల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంచడంతో పాటు, పాఠశాల స్థాయి క్రీడా కార్యకలాపాలకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా టిడిపి బొబ్బూరి రమేష్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రహదారులపై చిరు వ్యాపారులకు టీడీపి నిరంతరం అండగా ఉంటున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అన్నారు. మంగళవారం సి.ఎస్. పురంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చిరు వ్యాపారులకు ఎండ, వాన తగల కుండా నీడను ఇచ్చేలా సమకూర్చిన గొడుగులు పలువురు వీధి వ్యాపారులకు అంద జేశారు. ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా అన్నివర్గాల అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అందుకు నిదర్శనం ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి స్వంత ఖర్చు వెచ్చి ంచి నియోజకవర్గ పరిధిలో వీధివ్యాపారులకు నీడనిచ్చేలా గొడుగులు సమకూర్చినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన బ్రహ్మానంద రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ నాయకులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ నూతనంగా నిర్మించి ప్రారంభించిన సాయి కృష్ణ మల్టిస్పెషాలిటి వైద్యశాలను ఒంగోలు పార్లమెంట్ వైసీపి పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మంగళవారం సందర్శించారు. వైద్యశాలలో వసతులు, రోగులకు అందిస్తున్న సేవలు గురించి డాక్టర్ మురళీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన ప్రాంతంలో అన్ని హంగులతో మల్టిస్పెషలిటీ ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ యాదవ్‌ను బత్తుల బ్రహ్మానందరెడ్డి అభినందించారు.



## ఏడుకొండలను పరామర్శించిన గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొణిదెన గ్రామంలో మాజీ జడ్పీటీసీ తన్నీరు ఏడుకొండలు అనారోగ్యంతో బాధపడుతుండటంతో మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి వారిని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుడు యు. మార్కండేయులు పీహెచ్‌డీ డిగ్రీ సాధించారు. అన్నామలై యూనివర్సిటీ ఆయనకు పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణారావు మరియు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రక టనలో తెలి పారు. పీహెచ్‌డీ డిగ్రీ సాధించిన సందర్భంగా డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) సి. సుబ్బారావు, డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) వనమా దొర నాగ సాయినాథ్, మొదటి సంవత్సరం ఇన్‌చార్జి యస్. అమర నాథ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు యు. మార్కండేయులు కు అభినందనలు తెలిపారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: శ్రీశైలంలో శివ భక్తులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయటం దారుణమని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. భక్తులకు వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శ్రీశైల దేవస్థానం అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, భక్తులపై దాడికి నైతిక బాధ్యత వహిస్తూ దేవాదాయ శాఖ మంత్రి భక్తులకు క్షమాపణ చెప్పాలని, లాఠీ ఛార్జ్ చేసిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన తెలిపారు.




## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే ఆహ్వానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని బోనేని రవణమ్మ, భర్త కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని స్వీకరించి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో తప్పక పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొంటానని తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండనుందని, అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## అద్దంకి నియోజకవర్గానికి పుట్టంరాజు అభినందనలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలకు ముఖ్యమంత్రి సోమవారం కేటాయించిన ర్యాంకుల్లో అద్దంకి నియోజకవర్గం 81 శాతం మార్కులతో 'ఏ' గ్రేడ్ సాధించడం హర్షణీయమని పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజక వర్గంలో ప్రభుత్వ ప్రాధాన్యత పనులు సక్రమం గా అమలవడం, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల అమలులో జిల్లాలో అద్దంకి నియోజకవర్గం స్థిరమైన, సమర్థవంతమైన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ విజయం అద్దంకి ప్రజలందరికీ గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు, ప్రజాప్రతినిధులకు, అధికారులు, సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కె.రాజుపాలెం గ్రామంలో జాస్తి సందీప్ వివాహం ఇటీవలే జరుగగా మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## మత్స్యకారుల జీవనోపాధి కోసమే మీనోత్సవం: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: మత్స్యకారులకు స్థిరమైన జీవనోపాధి కల్పించడం కోసమే మీనోత్సవం ద్వారా గుండ్లకమ్మలో చేప పిల్లలను వదులుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ నదిలో మంగళవారం మంత్రి గొట్టిపాటి 2.50 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల ఉపాధి, సంక్షేమం కోసం గతేడాది 20 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసమే రాయితీతో కూడిన బోట్లు, వలలను అందిస్తున్నామని తెలిపారు. వేట నిషిద్ధ సమయంలోనూ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని గత వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని మంత్రి ఆరోపించారు. మత్స్యకారులకు నష్టం కలిగేలా గుండ్లకమ్మ గేట్లను విరగొట్టిన వైసీపీ నేతలు., ఇసుక దోపిడీ చేశారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గుండ్లకమ్మ ప్రాజెక్టుకు కొత్త గేట్లు పెట్టి, 2 టీఎంసీల నీటిని నిలువ ఉంచుతున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అదే విధంగా మత్స్యకారుల కోసం లక్షల సంఖ్యలో చేప పిల్లలను వదులుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.




## అట్టహాసంగా పాకల బీచ్ రీల్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14, 15 తేదీలలో సింగరాయకొండ మండలం పాకల బీచ్ లో నిర్వహించే ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించిన ప్రమోషన్ రీల్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రాత్రి నగరంలో అట్టహాసంగా జరిగింది. అద్దంకి బస్టాండు సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు శ్రీ. దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు ఆర్డీవో శ్రీమతి లక్ష్మీప్రసన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీ.కె. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో నిర్వహించే ఈ ఉత్సవములో కుటుంబసమేతంగా పాల్గొనాలని జిల్లా ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా వివరించారు.



## సర్వేయర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: జిల్లా సర్వేయర్ల సంఘం ముద్రించిన 2026 నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, సర్వేయర్‌ల సంఘం నాయకులు నాళం వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాసరావు, వై.బాబురావు, డి.పరిశుద్ధరావు, ముక్తియార్, మాధవరావు, నాగరాజు, ఎంఎస్ఎల్‌ఓలు బి.శేఖర్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ఉత్సాహంగా 2కె రన్

- పాకల బీచ్ ఫెస్టివల్ కు తరలిరావాలని నేతల పిలుపు
- 2కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దామచర్ల సత్య
- కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సందడే సందడి
- భారీగా తరలివచ్చిన విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు






కందుకూరు, మేజర్‌న్యూస్: ఈనెల 14, 15 తేదీలలో సింగరాయకొండ మండలం పాకల వద్ద బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు కందుకూరులో మంగళవారం 2కె రన్ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జెడ్పీ సీఈవో చిరంజీవి, సబ్ కలెక్టర్ హిమవంశీ, డీఎస్పీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ అనూష, ఎంపీడీవో రత్నజ్యోతితో సహా అనేకమంది అధికారులు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కాలేజీల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా గడుపుతూ సందడి చేశారు. కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మన కందుకూరుకు దగ్గరలోని పాకల వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్‌లో అందరూ పాల్గొనాలని, కుటుంబ సభ్యులతో తరలివచ్చి సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వినోదం, ఉల్లాసం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. నిత్యం ఒత్తిడితో, ఉరుకులు పరుగులతో జీవనం సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బీచ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్‌లో అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయ న్నారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇంకా ఇతర నాయకుల సహకారంతో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, కందుకూరు చుట్టుపక్కల ప్రజలంతా ఈ వేడుకల్లో పాలుపంచుకోవాలని దామచర్ల సత్య ఆహ్వానించారు. అలాగే యువ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందని సత్య చెప్పారు. లక్షల కోట్ల రూపాయలతో పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు. కందుకూరు ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తుందని దామచర్ల సత్య పేర్కొన్నారు. అంతకుముందు కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ వద్ద, సభా వేదికపై నాయకులు అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ ఉల్లాసంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, కూటమి పార్టీ నేతలు అధికారులు, ప్రైడ్ మీడియా ఈవెంట్స్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాదికి పామూరుకు రైలు తెప్పిస్తా

**అక్షర విద్యాసంస్థల 17వ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**
**కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావును అభినందించిన ఎమ్మెల్యే ఉగ్ర, ఎమ్మెల్సీ శ్రీకాంత్**
**రాష్ట్రస్థాయిలో 2, 3, 4 ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులకు బహుమతులు అందజేత**







పామూరు, మేజర్ న్యూస్ : వచ్చే ఏడాది అక్షర విద్యాసంస్థలు వార్షికోత్సవం నాటికి పామూరుకు రైలు తెప్పిస్తా అని కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. అక్షర విద్యాసంస్థల 17వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అక్షర విద్యాసంస్థలను తీర్చిదిద్దుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావును ఎమ్మెల్యే ఉగ్ర, ఎమ్మెల్సీ శ్రీకాంత్‌లు అభినందించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కష్టపడితే విజయాలు సాధించడం తథ్యం అన్నారు. సమాజంలో సేవ చేయాలనే తపన తనకు ఉందని అందుకే నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. కనిగిరి నుంచి పామూరు వరకు రైల్వే లైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని వచ్చే ఏడాది ఈ సమయానికి పామూరుకు రైలు తెప్పిస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ అక్షర విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 2, 3, 4 ర్యాంకులు సాధించడం అక్షర సంస్థల ప్రతిభకు నిదర్శనమని కొనియా డారు. ఈ విజయాల వెనుక కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు పట్టుదల, నిర్వహణ, విద్యార్థులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ ఉందని పేర్కొంటూ ఆయనను అభినందించారు. రాష్ట్రస్థాయిలో 2,3,4 ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. అక్షర విద్యా సంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు చిత్రపటాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), కదిరి సత్యప్రసాద్, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, సీఐ మాకినేని శ్రీనివాసరావు, ఎస్ఐ అనూక్, అక్షర విద్యాసంస్థల అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## కల్వర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక 10 వ డివిజన్ గుర్రం జాషువా కాలనీలో కార్పొరేషన్ నిధులు రూ.15లక్షలతో నూతనంగా నిర్మించిన కల్వర్టు, క్వారీ రబ్బీస్ రోడ్డు పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వర్‌రావు, ఇంజినీర్ ఏసయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు





అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు, కొల్లూరు మండలాల నుండి ఇరువురికి ఎల్ఓసి చెక్కులు అందించబడ్డాయి.కొల్లూరు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన జొన్నకూటి వీర నాగ పార్థు మరియు అమృతలూరు మండలం, పాంచలవరం గ్రామానికి చెందిన తురుమెళ్ళ నవీన్ లు, అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో జొన్నకూటి వీర నాగ పార్థు కు రూ 4,00,000 లు,తురుమెళ్ళ నవీన్ కు రూ 49,987లు మొత్తం రూ 4,49,987 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మంగళవారం అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## గోవాడ, చిన్నకొత్తపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

అద్దంకి, మేజర్‌న్యూస్: వ్యవసాయ సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గోవాడ మరియు చిన్నకొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ప్రతి రైతు వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డ్రోన్ యాప్ ను ప్రవేశపెట్టిందని ప్రతి రైతు యాప్ డౌన్లోడ్ చేసుకుని యాప్ ద్వారా పురుగుమందుల పిచికారీ కొరకు డ్రోన్ ను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ప్రతి రైతు తమ పొలాన్ని తామే ఈ పంట నమోదు చేసుకోవచ్చని , పొలం లో చీడపీడలు , నివారణ చర్యలు తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు శ్రీలక్ష్మి వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు

పర్చూరు,మేజర్ న్యూస్: పర్చూరు ఎస్సై పులి గోపి నేతృత్వంలో మంగళవారం. ఆకస్మికంగా పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించి మండలంలోని ఇనగల్లు గ్రామంలో బహిరంగ ప్రదేశాలలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 9120 రూపాయలు నగదు స్వాధీనం చేసుకోన్నమని,. జూదం ఆడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని. ఎస్సై పులి గోపి తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు నాగూర్ పాల్గొన్నారు.

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు క్రిష్ణకిశోర్‌కు ఆహ్వానం



గిద్దలూరు, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణకిశోర్ రెడ్డిని బోనేని రవణమ్మ భర్త కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ, కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో తప్పక పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొంటానని తెలిపారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



పర్చూరు, మేజర్‌న్యూస్: రోజు రోజుకు పెరుగు తున్న సైబర్ నేరాలు అవగాహన కలిగి ఉండాలని పర్చూరు ఎస్సై పులి గోపి అన్నారు మంగళవారం స్థానిక వై. ఆర్. ఎస్. హై స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పులి గోపి మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని. కేవలం ఒక ఓటిపితో బ్యాంక్ ఎకౌంట్. నగదు మొత్తం క్షణాలలో నగదు మాయమవుతుందని. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు ఓటీపీలు చెప్పటం కానీ లింకులను క్లిక్ చేయటం చేయకూడదని. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుంటూ కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించా లని. ప్రస్తుతం యువత ఆన్ లైన్ గేమ్ లకు, మాదక ద్రవ్యాలకు, బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడుతూ,. చదువులలో రాణించలేక బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటు న్నారని. కావున విద్యార్థి దశ నుండి లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యంలో విజయం సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. అపరిచితుల వాహనాల మీద ప్రయాణించరాదని అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని అన్నారు.

## మహాశివరాత్రి తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్న గంజాం మండలంలో మహాశివరాత్రి సందడి మొదలైంది. చిన్నగంజాం మండలంలో ప్రసిద్ధిగాంచిన కొత్తపాలెం లోని బాలకోటేశ్వర స్వామి దేవాలయం, సోపిరాల రామకోటేశ్వర స్వామి దేవాలయాల వద్ద ఈనెల 15న జరిగే మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భం గా రెండు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పనులు త్వరి తగతిన జరుగుతున్నాయని ఆయా కమిటీలు తెలియజేశాయి. కొత్తపాలెం శివాలయం వద్ద భూమి చదును కార్యక్రమం, ఆలయానికి రంగుల కార్యక్రమం, కోనేరు అభివృద్ధి పనులు, అన్నదానం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆలయ చైర్మన్ కుక్కల రామ కృష్ణారెడ్డి తెలియజేశారు. సోపిరాల శివాలయం వద్ద క్యూలైన్లు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ టి ఎస్ ఆర్ ఆంజనేయులు తెలిపారు. కొత్తపా లెంలో ఆరు విద్యుత్ ప్రభలు, సోపిరాలలో 8 విద్యుత్ ప్రభలు కట్టేందుకు సమాయత్తమ య్యారని వారు తెలిపారు. కొత్తపాలెం, చిన్నగంజాం పంచాయతీల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మారెడ్డి, మరియు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ వీధుల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. చిన్నగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు మరియు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలోని ఆయా రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమం మొదలుపెట్టారు.

## వెంకటేశ్వర్లు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



మార్టూరు, మేజర్‌న్యూస్: జొన్నతాళి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వర్లు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలాబాధాకరం అన్నారు. వెంకటేశ్వర్లు మృతి కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియా డారు. గ్రామ అభివృద్ధిని కాంక్షించే మంచి వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిని కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ క్రమ శిక్షణ , అంకిత భావంతో పనిచేసే మంచి నాయకుడ్ని కోల్పోయిందన్నారు.ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, పవిత్ర ఆత్మకు శాంతి కలగాలన్నారు.

## మ్యానుఫ్యాక్చర్ పొగాకుకు ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అన్ మ్యానుఫ్యాక్చర్ పొగాకుకు ఎక్సైజ్ డ్యూటీ 18 శాతం నుండి జీరో మేరకు తగ్గించడం పట్ల పొగాకు బోర్డు మాజీ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, ఒంగోలు 1 వ పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం నాయకులు ఆళ్ల సుబ్బారావులు. మంగళవారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల పొగాకు రైతులు ఉత్పత్తి వ్యయం తగ్గి వేలం కేంద్రాల్లో పొగాకు ధరలు మెరుగుపడి రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరలు లభిస్తాయని వారు ఈ సందర్భంగా ఆనందోత్సవాలను వ్యక్తం చేశారు. ప్రపంచ మసాలాల మార్కెట్లో కీలక పాత్ర పోషిస్తున్న సందర్భంగా ఈ ఒప్పందం ద్వారా నమస్తే ఎగుమతులు మరింతగా పెరిగే అవకాశం కలదన్నారు.



## బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన ఎంపిడివో

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎంపీడీవో నేతాజీ మంగళవారం బిల్ కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను బకాయిలను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 15వ తారీకు లోపు కమిషనర్ ఆదేశాల మేరకు 100% ఇంటి పన్ను బకాయిలను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని అన్నారు.అయితే మండల వ్యాప్తంగా 22% మాత్రమే ఇంటి పన్ను బకాయిలు వసూలు అయ్యాయని తెలిపారు. తుఫాను కారణంగా మండల పరిధిలోని రైతాంగం పూర్తిగా దెబ్బతిని రెండోసారి పంటలు సాగు చేయడం వలన ఇంటి పన్ను బకాయిలు వసూలు కావడంలేదని ఈ నెలాఖరుకల్లా 100% ఇంటి పన్ను బకాయిలను వసూలు చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మరక్షణ కోసం ధర్మనిధిని సమర్పిద్దాం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ధర్మరక్షణ కోసం ధర్మనిధి సమర్పిద్దామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు.కర్లపాలెం మండల సమావేశం జరిగింది. ధర్మనిధి కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ధర్మనిధి సేకరణ జరుగుతుందని హిందూ బంధువులందరూ ధర్మనిధి సమర్పించి ధర్మరక్షణ కోసం పాటుపడాలని తెలియజేశారు.ఈ నెల 14 వ తేదీన రెండవ శనివారం సత్సంగం కార్యక్రమాలు 23 వ తే ఏకాదశి నగర సంకీర్తనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మండల కన్వీనర్ నందిపాటి శివనాగమల్లేశ్వరరావు,ఊటుకూరి శ్రీనివాసరావు గాజుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రైవేటు పరిశ్రమల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి'

చీరాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు పొందుతూ రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రైవేటు పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు తప్పనిసరిగా రిజర్వేషన్లు అమలు చేయాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ డిమాండ్ చేశారు. చీరాలలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ లబ్ధి పొందుతూ నడుస్తున్న పరిశ్రమలు ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నప్పటికీ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కార్మికులను తీసుకురావడం మానేసి, స్థానిక నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని సూచించారు.ప్రభుత్వ రాయితీలకు సామాజిక బాధ్యతను అనుసంధానం చేయాలని, రిజర్వేషన్లు అమలు చేయని పక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని మాచవరపు జూలియన్ హెచ్చరించారు.



## గోడపత్రిక ఆవిష్కరణ

పర్చూరు. మేజర్‌న్యూస్. ఈనెల 12వ తేదీ లేబర్ కోడ్ రద్దు కై తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను సిపిఎం పార్టీ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. దుకాణ యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి సమ్మెను విజయం చేయాలని ఆకాంక్షించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని కి సంబంధించి రూపొందించిన గోడ పత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే నులి పురుగులను కచ్చితంగా నిర్మూలించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 17వ తేదీన జిల్లా స్థాయిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మూడు నుంచి 18 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఒకేషనల్ విద్యాసంస్థలు, బాలల సంరక్షణ కేంద్రాలు, బాలసదన్, నర్సింగ్ కాలేజీ, డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు, పారా మెడికల్, ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలు, బడి బయట ఉన్న పిల్లలందరికీ ఈ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 3,29,850 మంది చిన్నారులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇదే క్రమంలో చేతులు శుభ్రంగా కడుగుకోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పోషణ లోపం ఉన్న వారికి తప్పనిసరిగా ఈ మాత్రలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఇన్చార్జి డిపిఓ లవన్న, డి ఆర్ డి ఏ పీడీ బి.సింగయ్య, డీఈవో శ్రీనివాస్ సింగ్, మలేరియా అధికారి సోమ్లా నాయక్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.






## భూసార పరీక్షలు తప్పనిసరి


ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రైతులు మట్టినమూనాలు తప్పని సరిగా చేయించుకోవాలని ఇంకొల్లు మండల వ్యవసాయాధికారిణి ఎం.మేరమ్మ సూచించారు. ఇంకొల్లు మండలంలోని గొల్లపాలెం, హనుమోజిపాలెం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. మట్టి నమూనాల సేకరణ గురించి, మట్టి పరీక్షల ఆవశ్యతను గురించి రైతులకు వివరించారు. మట్టి నమూనాల ద్వారా మన భూమి ఏ పైర్లకి సరిపోతుందో తెలుస్తుందని, నత్రజని, భాస్వరం, పొటాషియం స్థాయిలను తెలియచేస్తుందన్నారు. ఈ పరిక్షల వల్ల భూమి చౌడు భూమి లేదా మంచి భూమి అని కూడా తెలుస్తుందన్నారు. రైతులు ప్రత్యేక యాప్ ద్వారా డ్రోన్ తో పైరుపై మందు పిచికారి కొరకు సర్వీస్ ప్రొవైడర్ కి అభ్యర్థన పెట్టుకోవచ్చని తద్వారా డ్రోన్ తో పురుగు మందు పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపాలెం, ఇంకొల్లు రైతులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతపై శక్తి టీం అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో, చీరాల పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు మంగళవారం శక్తి బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్సై పి.వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుల్ కే.సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, ఈవ్-టీజింగ్, బాల్య వివాహాలను నివారించడం, సోషల్ మీడియా లో ఫేక్ న్యూస్ నుండి జాగ్రత్త ఉండడం, మరియు అత్యవసర కాల్ నంబర్స్ 100, 112 ఉపయోగంపై వివరించారు.కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు శక్తి బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జబర్దస్త్ రోజా నీ వేషాలు ప్రజలు నమ్మరు: ఇక్కుర్తి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జబర్దస్త్ రోజా నువ్వు ఎన్ని వేషాలు వేసిన ప్రజలు అమాయకులు కాదని నీ గబ్బు నోరు తో తిరుపతి వెంకన్న, జనసేన నాయకులు మరియు జనసైనికుల జోలికి వచ్చావు. వాళ్ళ జోలి కి నీవు రావడంతో నీ రాజకీయ జీవితానికి ముగింపు కోరుకోవడమేనని జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ఎంతమంది దగ్గర డబ్బులు తీసుకుని వీఐపీ దర్శనాలు చేయించావో గుర్తులేదా?గోరంట్ల మాధవ్ చేసిన వీడియో చూడలేదా!అంబటి రాంబాబు సుకన్య,సంజన సంభాషణలో ని విషయాలు నీకు తెలియదా.మీ వైసీపీ వాళ్లను జనసేన మీదకు హనీ ట్రాప్ చేస్తున్నారని ప్రజలందరికీ తెలుసు 500 వీడియోలు తీసిన అమ్మాయి గురించి నువ్వు మాట్లాడటం నీకు సిగ్గుగా లేదా,నీకు త్వరలోనే అన్ని నిజాలే బయటకు వస్తాయని త్వరలోనే తమరు కూడా ఆడుదాం ఆంధ్రాలో ఎంత అవినీతి చేశారో బయటకు రావడంతో పాటు కటకటాల పాలుఅవుతారన్నారు.అప్పుడు తెలుస్తుంది జనసేన దెబ్బ అంటే ఏమిటో ఒక్కు దగ్గర పెట్టుకుని ప్రవర్తిస్తే మంచిదని బాపట్ల జిల్లా నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు,జబర్దస్త్ రోజా ని హెచ్చరించారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి



బాపట్ల, మేజర్ న్యూస్: కార్మిక వర్గాలకు తీవ్ర నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పంటలకు మద్దతు ధరల చేయాలనే తదితర డిమాండ్లతో ఈనెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు అన్ని రంగాల ప్రజలు భాగస్వామ్యం కావాలని కార్మిక, కర్షక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం సిఐటియు, ఎఐటియుసి,ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాల అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాపట్ల జిల్లా సిఐటియు కార్యదర్శి సి.హెచ్. మజుందార్ మాట్లాడుతూ కార్మికుల మెడలకు ఉరి తాళ్లను బిగించే లేబర్ కోడ్లు తెచ్చిన కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. కార్పొరేట్ వ్యవసాయం తీసుకొచ్చి రైతులను రోడ్డు మీద పడేయాలని కుట్ర చేయగా రైతులు పోరాటాలతో అడ్డుకున్నారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని కోరారు. సమ్మెను జయప్రదం కోసం కార్మిక సంఘాల అధ్వర్యంలో బైక్ ర్యాలీ సీల్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం రథం బజార్ పాత బస్టాండ్ వరకు సాగింది అని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్ టియుసి,జిల్లా నాయకులు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్. గంగయ్య, డి.రవి, కె.శరత్,అశోక్,నాగేశ్వరావు, కోటేశ్వర రావు,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## వెట్టిచాకిరిపై అవగాహన కలిగి ఉండాలి: తహసీల్దార్ జయలక్ష్మి

కనిగిరి, మేజర్‌న్యూస్: వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జయలక్ష్మి అన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ, మార్కాపురం జిల్లా వెట్టి విమోచన కూటమి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెట్టి విమోచన కూటమి ఆధ్వర్యంలో వెట్టి చాకిరి నిర్మూలనపై రూపొందించిన అవగాహన కరపత్రాన్ని తహసీల్దార్ జయలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెట్టి చాకిరి నేరమని, బలవంతపు పనులు చేయించడం చట్టరీత్యా శిక్షార్హమని తెలిపారు. ఎవరైనా వెట్టి చాకిరికి గురైతే సంబంధిత అధికారులను, పోలీస్ వారిని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్,వెట్టి విమోచన కూటమి కనిగిరి డివిజన్ కన్వీనర్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు





బాపట్ల, మేజర్‌న్యూస్: ఏకాగ్రత, పట్టుదల దానికితోడు సృజనాత్మక జతకలిస్తే అద్భుత చిత్రాలు గీయగలరు చిన్నారులు అని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విజయలక్ష్మీపురంలోని రోటరీ కళ్యాణ మండపం నందు రోటరీ యువజన వారోత్సవాలు సందర్భంగా చిన్నారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటేరియన్ అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రోటరీ క్లబ్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిభ పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు స్వీయ సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని వివరించారు. చిన్నారుల్లో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని వాటిని ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు వేదికగా మారుతాయని వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, రోటరీ సీనియర్ సభ్యులు బుర్లే రామ సుబ్బారావు, హరిబాబు, డాక్టర్ వీర రాఘవయ్య, న్యూ జనరేషన్ చైర్మన్ రమేష్ బాబు, జిట్టా శ్రీనివాసరావు, ఖాసిం, జెవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు శక్తి యాప్ రక్షణ

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పాఠశాలలో చదువుకుంటున్న బాలికలు మంచి నడవడికతో ఉన్నతంగా ఎదగాలని వేమూరు ఎస్సై శ్రీనివాసరావు తెలియజేశారు. మంగళవారం చావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి యాప్ ద్వారా మహిళలకు బాలికలకు జరుగు ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ బాలికలకు రక్షణ కవచంగా ఉంటుందన్నారు ఆపదలో ఉన్న బాలికలు శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే తక్షణమే వారికి అండగా నిలిచే విధంగా ఉపయోగపడుతుందన్నారు.యాప్ ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. సత్ప్రవర్తనతో మెలుగుతూ మంచి విద్యాబుద్ధులు అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా శక్తి యాప్ ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు శక్తి యాప్ బృందం సభ్యులు ఉన్నారు.

# రైస్‌మిల్ బిల్లులను తమ వెంటే ఉంచుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెద్దుల్లపల్లి చెక్ పోస్ట్ వద్ద ఎటువంటి రసీదులు లేకుండా, ట్రక్ షీట్ లేకుండా బాపట్ల శ్రీనివాస్ రైస్ మిల్లుకు వెళ్తున్న నాలుగు ధాన్యం లోడు ట్రాక్టర్ వాహనాలను మంగళవారం చెక్ పోస్ట్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. మా వాహనాల ఆపుతారా అంటూ చెక్‌పోస్ట్ సిబ్బందిపై వాగ్వాదానికి ట్రాక్టర్ డ్రైవర్లు, మిల్ నిర్వాహకులు దిగారని చెక్ పోస్ట్ సూపర్వైజర్ జ్యోతి తెలిపారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వారికి సరిగి చెప్పడంతో వివాదనత్వం అడిగింది.

# నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదనలు

- రూ.10కోట్లు మంజూరు అనుమతులకు ప్రతిపాదనలు
- మొదటి మూడు ఫ్లోర్లు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్
- పై రెండు అంతస్తుల్లో మున్సిపల్ కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు
- ఎమ్మెల్యే ముత్తుముల ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ రమణ బాబు కసరత్తు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కార్యాలయం స్థానంలో భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. మొదటి 3 అంతస్తుల్లో షాపింగ్ కాంప్లెక్స్. పై రెండు అంతస్తులలో మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మిస్తారు. ఇందుకు అవసరమయ్యే నిధుల మంజూరు కోసం శాసనసభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంలోని మున్సిపల్ శాఖ ద్వారాప్రయత్నాలు మొదలుపెట్టారు. పట్టణం లోని వీధులన్నీ చిన్నవిగా ఉండడంతో చిరువ్యా పారులు రోడ్లపైనే వ్యాపారాలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దానికితోడు ఒక మాదిరి వ్యాపారం చేయాలన్నా గదుల కొరత వేధిస్తున్నది. వీటన్నింటికీ పరిష్కారం కోసం ఎమ్మెల్యే ముత్తుములఅశోక్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కార్యాలయం ఇరుకుగా ఉండడంతో కొత్త భవన నిర్మాణానికి రూ.10 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కార్యాలయ ప్రాంగణం, చుట్టూ ఉన్న స్థలం సుమారు 56 సెంట్లు ఉండగా పక్కనే ఉన్న కూరగాయల మార్కెట్ స్థలం కూడా మున్సిపాలి టీదే. అదీ ఇదీ కలుపుకుంటే సుమారు 65 సెంట్లు వస్తుంది. కార్యాలయ భవనం, చుట్టూ ఖాళీ స్థలం లో 5 అంతస్తుల భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి అందులో మొదటి 3 అంతస్తులు వ్యాపారుల కోసం, పైన ఉన్న 2 అంతస్తులు మున్సిపల్ కార్యాలయం కోసం వినియోగించే విధంగా తాత్కాలిక ప్లాన్ రూపొందించారు. వ్యాపారులకు ఒక లిఫ్ట్, కార్యాలయానికి వెళ్లే ఉద్యోగులు, ప్రజల కోసం మరో లిఫ్ట్ను ఏర్పాటు చేస్తే ప్రతినెలా అద్దెల రూపంలో మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదాయం లభిస్తుంది. దానికితోడు వందలాది మంది చిరు, మధ్యతరగతి వ్యాపారులకు తక్కువ అద్దెతో వ్యాపారాలు చేసుకునే వెసలుబాటు కూడా కలుగుతుంది. ఈప్రాంతం పట్టణ నడిబొడ్డున ఉండడంతో వ్యాపారాలకు కూడా డోకా ఉండదు. పీపీపీ పద్ధతిలో షాపింగ్ కాంప్లెక్స్, కార్యాలయ భవనం నిర్మిస్తే నిర్మాణ వ్యయానికి ప్రభుత్వంపై కూడా పెద్దగా భారం ఉండదు. బ్యాంకర్ల నుంచి సులభంగా రుణం పొందే అవకాశం ఉంటుంది. మున్సిపల్ అధికా రులు ఆమేరకు ప్రాథమిక అంచనాలతో ప్రభు త్వానికి నివేదిక పంపగా వీటి మంజూరు కోసం స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కమిషనర్ ఇవి రమణబాబు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. కార్యరూపం దాల్చితే వందలాది మంది వ్యాపారు లకు తక్కువ అద్దెతో వ్యాపారాలు చేసుకునే అవ కాశం కలుగుతుంది. దీనికితోడు స్టేషన్ రోడ్డులో గల పాత మహిళ బ్యాంక్ స్థలంలో కూడా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు నిధుల మంజూరు కోసం కూడా ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపించారు.



## 'గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్ళటానికి గురుకుల పాఠశాలలు ఎంతో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల లక్ష్మీరెడ్డి తెలిపారు. మంగళ వారం టంగుటూరులోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ పేద పిల్లల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల నిర్వహణకు అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉన్నత స్థితికి వెళ్ళాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు కూలి పనులకి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళటం, ఆర్థిక స్థితి బాగాలేకపోవటం పిల్లలను చదివించుకోలేని పరిస్థితి అని, నేడు ప్రభుత్వం గురుకులాలు, కె.జి.బి.వి లు తీసుకు వచ్చి విద్యార్థులకి మంచి విద్యను అందిస్తున్నారన్నారు. విద్యార్థులతో వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. మెనూ తప్పకుండా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. పప్పు, వెజిటబుల్ కూర, ఆయన రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, సమ గ్రశిక్ష బాలికా సంరక్షణ అధికారి హేమలత, డి.ఎస్. ఓ పద్మశ్రీ, డి.ఎం. సివిల్ సప్లైస్ అధికారి వరలక్ష్మి, పాల్గొన్నారు.

## ఎనిమిది గ్రామాల్లో నెల రోజుల్లో పూర్తి చేశాం: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల




రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలు ఎనిమిది గ్రామాలలో నెల రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సి సి ఎల్ ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మికి తెలిపారు. రీ సర్వేపై సి సి ఎల్ ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జేసీలతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకాల జారీపై సమగ్ర ప్రణాళిక రూపొందించుకున్నామని జిల్లా కలెక్టర్ సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాలుండగా 10 గ్రామాలను ఎంపిక చేసుకున్నామన్నారు. 5,569 పాస్ పుస్తకాలు ఇవ్వాలని లక్ష్యంకాగా, ఇప్పటికే 4,236 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. 76.6 శాతం ఈకేవైసీ లక్ష్యానికి చేరుకున్నామని, మిగిలినవి నెల రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని సి సి ఎల్ ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో ప్రక్రియ జరగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, భూములు రికార్డులశాఖ ఏడి కెవి శేషగిరిరావు, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## 'సహకార సంఘాలు మరింత అభివృద్ధిలోకి రావాలి'

సూర్యప్రతినిధి, బాపట్ల



సహకార సంఘాలు మరింత అభివృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. జిల్లా సహకార సంఘాల అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రణాళికల రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 1,121 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. వీటి పరిధిలో నాలుగు పెట్రోల్ బంకులు, జనరిక్ మందుల దుకాణాలు పనిచేస్తున్నాయన్నారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా సంఘాల కార్యకలాపాలు ఉండాలన్నారు. సహకార శాఖ పరిధిలో నిర్మిస్తున్న 35 గోదాముల పరిస్థితులపై ఆరా తీశారు. రైతులకు ప్రయోజనకరంగా గోదాములు ఉండాలని, నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి చిత్తూరి శ్యాంసన్, వ్యవసాయ శాఖ జెడి విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, కేంద్ర సహకార బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గానికి 'ఏ' గ్రేడ్'పై రామన్నపేటలో సంబరాలు



వేటపాలెం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నియోజకవర్గాల ర్యాంకింగ్స్ లో చీరాల నియోజకవర్గం 'ఏ' గ్రేడ్ సాధించిన సందర్భంగా వేటపాలెం మండలం రామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని రావూరిపేటలో సంబరాలు నిర్వహించారు. ఎం.ఎం. కొండయ్య సారథ్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నేతృత్వంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టడం వల్లే చీరాల నియోజకవర్గం 79 శాతం మార్కులతో 'ఏ' గ్రేడ్‌ను సాధించిందన్నారు.క్షేత్రస్థాయి సర్వేలో ప్రజల నుంచి వచ్చిన సానుకూల స్పందన, ఎమ్మెల్యే స్వయంగా అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిం చడం ఈ ఘనతకు కారణమని పేర్కొన్నారు. ఇది చీరాల నియోజ కవర్గ ప్రజలందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్ణ శ్రీనివాసరావు, ఒలుకుల కోటయ్య, గుత్తి కుమార్, ఒలుకుల సుబ్రహ్మణ్యం, పింజల సుబ్రహ్మణ్యం, అయ్యప్ప, గౌర బత్తిని శంకర తదితరులు పాల్గొన్నారు.

## సర్వే సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రాష్ట్రంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో భాగంగా సర్వే సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ కుటుంబ సభ్యుల సర్వే గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా జరుగుతున్న దన్నారు.ఇది చాలా ముఖ్యమైన సర్వే అని తెలిపారు.ప్రతి కుటుంబంలో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించబడతాయన్నారు.ఈ ముఖ్యమైన సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు చెప్పనటువంటి వారి వివరాలు ప్రభుత్వం వద్ద సమాచారం ఉం డదని సాయిబాబా తెలిపారు.ఫలితంగా ప్రభుత్వం ద్వారా లభించే ఎటు వంటి పథకాలు గాని, సంక్షేమం గాని,అభివృద్ధి గాని మీకు అందే అవకాశం ఉండదన్నారు.గ్రామవాసులు ఎక్కడెక్కడ ఉన్నా ఈ సర్వే సమయంలో భట్టిప్రోలు వచ్చి మీ కుటుంబ సభ్యుల సర్వేలో పాల్గొని వివరాలు చెప్పి ప్రభుత్వానికి గ్రామ సచివాలయానికి సహకరించవలసిందిగా సాయిబాబా కోరారు.

## శాఖ గ్రంథాలయానికి భూమి కేటాయింపు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యురాలు మగతాల పద్మజ శాఖ గ్రంథాలయంకు భూమి చంద్రమౌళి పార్కులో కేటాయింపు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యురాలు మగతాల పద్మజ తెలిపారు. మంగళ వారం శాఖ గ్రంథాలయంను ఆమె ఆకస్మిక తనిఖీ చేసి, పత్రికా విభాగము ను, పుస్తక విభాగమును పరిశీలించారు. అనంతరం గ్రంథాలయ రికార్డులను, రిజిష్టర్ ను, శిక్షణ ఫౌండేషన్ కంప్యూటర్ రిజిష్టర్ ను పరిశీలించి శాఖా గ్రంథాలయ అధికారి కి గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించిన సలహాలు సూచనలు అందజేసినారు, శాఖ గ్రంథాలయం 15 సెంట్లు భూమి చంద్రమౌళి పార్కులో కేటాయించి ఉన్నందున దానిలో కొత్త గ్రంథాలయం నిర్మించుటకు ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలిపారు.



## వసతిగృహాన్ని పరిశీలించిన డిఈవో

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక కస్తూరిబా గురుకుల విద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన బి గ్రేడ్ బాలికల వసతి గృహాన్ని మంగళవారం సాయంత్రం బాపట్ల, విద్యాశాఖ అధికారి డి.శ్రీనివాస్ పరిశీలించారు.విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. మెనూలోని ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, రమేష్ బాబు తదితరులు ఉన్నారు.



## రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో హనుమంతునిపాడులో వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా తమ రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆధార్ తరహా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య కొరకు వెంటనే నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. వ్యవసాయ పథకాలు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై సూక్ష్మ సేద్య, వ్యవసాయ పరికరాలు, అలాగే సబ్సిడీపై విత్తనాలు, సూక్ష్మ పోషకాలు మరియు ఎరువులు పొందుటకు రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలి అని తెలిపారు. మండలంలో వ్యవసాయ భూమి కలిగి ఇతర ప్రాంతాలకు తాత్కాలిక వలస వెళ్లిన రైతులు కూడా ఈ విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకునేలా గ్రామాలలో వ్యవసాయ సిబ్బందితో కలిసి మంగళవారం నాడు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రసూల్, వ్యవసాయ శాఖ సిబ్బంది ఖదీర్ అహ్మద్, నవ్య, కళ్యాణి ఈశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి

పంగులూరు, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి పుణ్యక్షేత్రానికి దర్శనం కోసం వచ్చే వేలాది మంది భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్న దాన సత్ర అధ్యక్షులు దంతనాల కనకరత్నచారి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో తిరునాళ్ల ఆహ్వాన పత్రాలను అందజేశారు. మార్చి నెల 2 తేదీన జరుగు సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరణాల మహోత్సవానికి బాపట్ల జిల్లా బిజెపి ఆఫీసులో బిజెపి జిల్లా అధ్యక్షులు బంగారు బాబు ని కలిసి ఆహ్వాన పత్రిక అందించి మార్చి రెండో తేదీన జరుగు సింగరకొండ ప్రసన్న ఆంజనేయస్వామి తిరుణాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగనకొండ అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి,కోశాధికారి పూసపాటి సాంబశివరావు, సోడా వెంకటేశ్వరరావు, అద్దంకి హరిబాబు బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై సమీక్ష



పొన్నలూరు, మేజర్‌న్యూస్: మంగళవారం రోజున డివిజినల్ డెవోల ప్మెంట్ ఆఫీసర్ (డిడిఓ), కందుకూరు డివిజన్ దాసరి. రాంబాబు మాలపాడు విలేజ్ సెక్రటరియేట్ బయోమెట్రిక్ అటెండెన్స్, ఏకీకృత కుటుంబ సర్వే , అక్షర ఆంధ్ర గురించి రివ్యూ చేసినారు.అధే విధంగా బయోమెట్రిక్ అటెండెన్స్ 100%ఉండాలని, గవర్నమెంట్ సర్వేలు యుఎఫ్ఎస్ ప్రతి సచివాలయం ఫంక్షనరీ రోజుకు మినిమం 10 హౌసెస్ కంప్లీట్ చేయాలనీ, అక్షర ఆంధ్ర ప్రోగ్రాం ప్రతి రోజు జరగాలని సూచనలు ఇవ్వటం జరిగింది.

## 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్' -2026



టంగుటూరు, మేజర్‌న్యూస్: భారత దేశంలోని తీర రక్షణ, ప్రజల మధ్య అవగాహనను పెంచేందుకు, కేంద్ర పరిశ్రమ భద్రతాదళం ఆధ్వర్యంలో 'వందే మాతరం కోస్టల్ సైక్లోథాన్ 2026' అనేది ఒక భారీ సైక్లింగ్ ఈవెంట్ నిర్వహించబడుతోంది. ఈ ఈవెంట్ 2025 ఎడిషన్‌ను ఆధారంగా తీసుకొని, దేశంలోని తీరప్రాంతాలను కవర్ చేస్తూ ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిం చడంపై మరింత దృష్టి పెడుతుంది. ఈ 25 రోజుల యాత్ర సుమారు 6,500-6,553 కిమీ దూరాన్ని ఎవరూ వదలకుండా, భారతదేశం పూర్వ, పశ్చిమ తీర ప్రాంతాలపై ప్రదర్శన ఇవ్వాలని లక్ష్యంగా తీసుకుంది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ అక్కడ మిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మధుసూదన్, ఇతర విభాగ అధిపతులు, ఎన్సిసి కేర్ టేకర్ వసంత్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం. మల్లికార్జున్‌రావు, బి. సురేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులకు అధ్యయన తరగతులు నిర్వహించాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేకంగా అధ్యయన తరగతులు నిర్వహించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం మరింత పెరగడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 23వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్న తరుణంలో జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా, 400 మంది విద్యార్థులు గైర్హాజర్ పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్చూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 83 మంది విద్యార్థులకు గాను 62 మంది మాత్రమే హాజరవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మిగిలిన కళాశాలలలోను ఇదే మాదిరి కారణాలు లేకుండా విద్యార్థులు గైర్హాజరవడం, నిర్లిప్తంగా వ్యవహరించడంపై అసహన వ్యక్తం చేశారు. ముందస్తుగా నిర్వహించిన ప్రీపబ్లిక్ పరీక్షల లో చెరుకుపల్లి మండలం కావూరు జూనియర్ కళాశాలలో 91 విద్యార్థులు హాజరు కాగా, 33 మంది ఫెయిల్ అవ్వడం ఏమిటని నిలదీశారు. చీరాలలో 39 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించడం ఏమిటని ప్రశ్నించారు. అన్ని కళాశాలల ప్రధానా



చార్యులు, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఓను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి కళాశాలల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నివేదించాలన్నారు. అధికారులే బాధ్యతారహిత్యంగా పనిచేస్తుంటే పిల్లలు ఎలా చదువుకుంటారని కలెక్టర్ నిలదీశారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి, అలాగే నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యతను ప్రధాన ఆచార్యులు విస్మరించడం మంచి పద్ధతి కాదన్నారు. వారి ఎదుగుదలకు తోడ్పాటును అందించాల న్నారు. మీ నిర్లిప్తత విద్యార్థులకు శాపంగా మారకూడద న్నారు. కళాశాలల ప్రధానా చార్యులు, అధ్యాపకులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇప్పటివరకు విద్యార్థుల పట్ల శ్రద్ధ లేకపోవడంతోనే ఫలితాలు తక్కువగా వస్తున్నాయన్నారు. సమగ్ర ప్రణాళికతో అధికా రులు ముందుకు నడవాలని సూచించారు. సమగ్ర శిక్ష అభియాన్ కింద ప్రభుత్వ పాఠశాలల్లో 437 పనులకు రూ.29 కోట్ల నిధులు మంజూర య్యాయని కలెక్టర్ చెప్పారు.

విద్యార్థులకు ఎలాంటి ఆసౌకర్యం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టాల న్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యాలపై శిక్షణలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉద్యోగమేళా లు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, ఇంటర్మీడి యట్ బోర్డ్ జిల్లా అధికారి జుబేర్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కె.సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, ఆయా ప్రభుత్వ జూనియర్‌కళాశాలలప్రధానాచార్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణలో నగర ర్యాంకింగ్ మెరుగుపరచాలి

రేపల్లె మేజర్ న్యూస్; సమష్టి కృషితో స్వచ సర్వేక్షణలో ఉత్తమర్యాంకింగ్ సాధించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని మున్సిపల్ కమిషనర్ కే. సాంబశివరావు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొ రేషన్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెనెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మునిసిపాలిటీ పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) రిసోర్స్ పర్సన్స్, పర్యావరణ కార్యదర్శులు, ప్రజారోగ్య కార్యదర్శులు, మేస్త్రీ లు వివిధ విభాగాలకు చెందిన సచివాలయ సిబ్బందికి ఒక్కరోజు పూర్తిస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ కేవలం ర్యాంకుల పోటీ మాత్రమే కాకుండా, నగర పరిశుభ్రత, ప్రజారోగ్యం పౌరుల జీవన ప్రమాణాలను మెరుగు పరచే సమగ్ర కార్యక్రమమని తెలిపారు. ప్రతి కార్యదర్శి, రిసోర్స్ పర్సన్ తమ పరిధిలో చేపట్టే ప్రతి కార్యాచరణ స్వచ సర్వేక్షణ స్కోరింగ్ పై ప్రత్యక్ష ప్రభావం చూపు తుందని తెలిపారు. వ్యర్థాల వేర్పాటు, డోర్-టు-డోర్ సేకరణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, ఫీల్డ్ స్థాయి అమలు, సరైన డాక్యుమెంటేషన్ ప్రజల చైతన్యం వంటి అంశాలను ప్రాధాన్యతతో అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణా తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి శిక్షకులుగా హరీష్ పాల్గొన్నారు, శిక్షణను ప్రారంభించిన ప్రతి ఉద్యోగి తమ సామర్థ్యాలను నిరంతరం మెరుగు పరుచు కుంటూ, ఉత్తమ ఆచరణ లను (బెస్ట్ ప్రాక్టీసు) అనుసరించి విధుల్లో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు స్వచ భారత్ లక్ష్యాల సాధనకు, అలాగే స్వచ సర్వేక్షణ లో మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఘన వ్యర్థాల నిర్వహణ, మూలం లోనే వ్యర్థాల వేర్పాటు, డోర్-టు-డోర్ వ్యర్థాల సేకరణ, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రజల భాగస్వామ్యం, శుభ్రత ప్రమాణాలు ముఖ్యంగా స్వచ సర్వేక్షణలో నగర ర్యాంకింగ్ మెరుగుపరచడం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు స్వచ భారత్ స్వచ ఆంధ్ర స్వచ రేపల్లె లక్ష్య సాధనకు దిశా నిర్దేశం చేశారు.

## రామాపురం భూమి వివాదంపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ విచారణ



వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని రామా పురం సముద్రతీర ప్రాంతంలో ఎస్సీ కుటుంబానికి చెందిన భూమి వివాదం జిల్లా స్థాయిని దాటి రాష్ట్ర ఎస్సీ కమిషన్ దృష్టికి చేరింది. బాధితుడు తాడేపల్లి ప్రసాద్ రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించడంతో అధికారుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భూమి అంశానికి సంబంధించి స్పష్టమైన రికార్డులు, చట్టపరమైన రక్షణలు ఉన్నప్పటికీ వాటి అమలులో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్సీ కుటుంబాలకు కేటాయించిన భూముల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు, నిబంధనలు ఉన్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుల బృందం మంగళవారం రామాపురం సముద్రతీర ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి భూమి వివాదంపై విచారణ నిర్వహించింది. భూమి ప్రస్తుత పరిస్థితి, బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక అధికారుల పాత్రపై కమిషన్ సభ్యులు సమగ్రంగా వివరాలు సేకరించారు.ఈ విచారణలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం రావాడ, బాబుశ్రీపతి, భిక్షం మేకల, పాకనాటి గౌతమ్ రాజ్, రమణ్జినమ్మ పాల్గొన్నారు. వీరితో పాటు జాయింట్ కలెక్టర్ భావన, ఆర్‌డీఓ చంద్రశేఖర్ నాయుడు, తహసిల్దార్ జి. గీతరాణి హాజరయ్యారు.భూమి వివాదానికి సంబంధించిన అంశాలపై బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు, అధికారులతో కమిషన్ సభ్యులు నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విచారణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చీరాల డీఎస్పీ మహమ్మద్ మోయిన్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ పీ. శేషగిరిరావు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరెడ్డికి గొట్టిపాటి లక్ష్మీ దంపతులు నివాళి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన తాళ్లూరులో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యిడమకంటి శ్రీనివాసరెడ్డి (46) మంగళవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన కు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. ఈ విషయం తెలుసుకున్న దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హుటాహుటిన తాళ్లూరులోని వారి నివాసానికి వెళ్లి యిడమకంటి శ్రీనివాసరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి చాలా భావోద్వేగానికి గురైయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సంతాపం వ్యక్తం చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భరోసా ఇచ్చారు డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, వెంకటేశ్వర రెడ్డి రాష్ట్ర నాటకళా పరిషత్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి, వి.సుబ్బయ్య, ఆర్.వెంకట్రావు, పిన్నిక రమేష్, కైపు రామకోటిరెడ్డి, గొల్లపూడి వేణుబాబు. తాళ్ళురు గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకా రెడ్డి, నారి పెద్ది కల్యాణ్ చక్రవర్తి, పుట్టా నరసింహారావు, వెలుగు సుబ్బారావు, కుమ్మిత వెంకటరెడ్డి, సాగర్, పెరిరెడ్డి డానీ, రాయుడు, వై.కాశిరెడ్డి, నాగిరెడ్డి, తెలుగు దేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

